## కేతకిని దర్శించుకున్న ఐజి సుమతి



పూర్ణకుంభంతో ఐజి సుమతికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

**ఝరాసంగం, నవంబరు 10, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమే తంగా కొలువుండి భక్తులతో దక్షిణ కాశీగా నిత్యపూజలందుకుంటున్న శ్రీ కేతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని ఆదివారం రాష్ట్ర ఐజి సుమతి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఐజి సుమతిని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుం డగా సుమతి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సుమతికి ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందచేశారు. కార్యక్రమంలో ఎస్ఐ నరేష్, ఆలయ అర్చకులు బసయ్యస్వామి, సంగయ్యస్వామి, మల్లికార్జున్‌స్వామి, ఆలయ పాల్గొన్నారు.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## బాధిత కుటుంబాలను పరామర్శించిన కేంద్ర మంత్రి



**అక్కన్నపేట, నవంబరు10, ప్రభాతవార్త** మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన జనగామ లక్ష్మణ్‌రావు ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది తిరిగి ఇంటికి వచ్చిన ఆయనను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆదివారం రోజున పరామర్శించారు. అనంతరం మండలంలోని పంతుల్‌తండా గ్రామానికి చెందిన కరెంటోతు స్వరూప, కరెంటోతు కవితలు ఆర్టీసి బస్సు ఢీకుని మృతి చెందిన విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయంగా రూ 25వేల సహాయం అందించారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ప్రభుత్వం తరపున బాదిత కుటుంబాలకు సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న మెదక్ ఆర్డీవో రమాదేవి

## సర్వేలో ఎన్యూమరేటర్లు నిర్లక్ష్యానికి తావివ్వొద్దు

### మెదక్ ఆర్డీవో రమాదేవి

**చిన్నశంకరంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త:** దేశంలోనే ప్రథమంగా చేపట్టిన ఇంటింటి కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్లు ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చూడాలని మెదక్ ఆర్డీవో రమాదేవి సూచించారు. ఆదివారం చిన్నశంకరంపేట పట్టణంలోని సర్వేను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆమె మట్లాడుతూ గ్రామాలలో చేపడుతున్న కులగణన సర్వేలో ప్రతి ఒక్కరి వివరాలను అధికారులు పకడ్బందిగా నమోదు చేయాలన్నారు. సర్వేలో ఎన్యూమరేటర్లు వివరాలను సేకరించే ఫారంలలో నమోదు చేసే విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించటానికి సూచనలు చేశారు. ఎ ఒక్క ఇంటిని కూడ వదలకుండ సర్వేను పకడ్బంధీగా పూర్తి చేయాలన్నారు. అధికారులు వచ్చిన సమయానికి కుటుంబసభ్యుల్లో ఒకరైనా ఇంటి వద్ద ఉండి వివరాలను అందించాలని ఆదార్, రేషన్ కార్డు, ధరణి పుస్తకాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనంతరం పట్టణంలోని ఏర్పాటు చేసిన ఓటరు నమోదు శిబిరాన్ని పరిశీలించారు. 18 సంవత్సరాలున్న ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని, ఓటరు జాబితాలో తప్పులుంటే సవరించుకోవాలని అన్నారు. తహసీల్ధార్ మన్నన్, ఎంపీడీవో దామోదర్‌లు ఉన్నారు.

## అసత్యపు ఆరోపణలు చేస్తే ఉరుకోం

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు : అత్తు



మాట్లాడుతున్న కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు అత్తు

**సిద్దిపేట అర్బన్, నవంబరు 10, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అబద్దాలు మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తే చూస్తూ ఉరుకోమని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. సిద్దిపేటలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణపై పర్సంటేజీలు తీసుకుంటున్నారని అవాస్తవులు మాట్లాడడం సరికాదన్నారు. హరికృష్ణ పర్సెంటేజీలు తీసుకున్నట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. మైనంపల్లి హన్మంతరావు సిద్దిపేటకు వస్తుంటే బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. సిద్దిపేటలోని భూ కబ్జాదారులైన బిఆర్ఎస్ నాయకుల బాగోతం బయటపెడుతామన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యాలు చేయడం మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులకు హితువు పలికారు. సమావేశంలో పార్టీ నాయకులు తప్పెట శంకర్, గ్యాదరి మధు, గయాజుద్దీన్, పరుశరాములు, నజ్జు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిదాలు లేకుండా సర్వే వివరాలు నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



ఎన్యూమరేటర్లకు సూచనలు చేస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

**పుల్‌కల్, నవంబరు 10, ప్రభాతవార్త:** గ్రామాల్లో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే వివరాలను తప్పిదాలు లేకుండా నమోదు చేయాలని, సర్వేకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు ఆదివారం మండల పరిధిలోని గొంగ్లూరులో పోలింగ్ బూత్, సర్వేలను పరిశీలించి పుల్‌కల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి మాట్లాడుతూ జిల్లాలోని 647 గ్రామ పంచాయితీలతో పాటు సంగారెడ్డి, అదోలు, నారాయణఖేడ్, అమీన్‌పూర్ మున్సిపాలిటీల్లో సజావుగా సాగుతోందని వివరించారు. జిల్లా వ్యాప్తంగా 4.10లక్షల నివాస గృహాలను, 3400 ఎన్యూమరేటర్లను బ్లాకులుగా విభజించి 150 ఇండ్లకు ఒక ఎన్యూమరేటర్‌ను, 10 మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్‌వైజర్ చొప్పున నియమించినట్లు గుర్తు చేశారు. గ్రామాల్లో కొనసాగుతున్న సర్వేను నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఆర్‌డిఓలు, ఎంపిడిఓలు తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తున్నారన్నారు. సేకరించిన సమాచారాన్ని డేటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వార ఎప్పటికి అప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. గొంగ్లూర్‌లోని పోలింగ్ బూత్‌ను తనిఖీ చేశారు. ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రీయలో భాగంగా చేపడుతున్న ఓటరునమోదు కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. మండల కేంద్రమైన పుల్‌కల్‌లో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులక అందచేస్తున్న సౌకర్యాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా పంట రికార్డులు సరైన విధంగా నమోదు కావడం లేదని, దీంతో తాము అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకుపోయారు. కార్యక్రమంలో అందోలు ఆర్‌డిఓ పాండు, పుల్‌కల్ తహసీల్దార్ కిరణ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగూరు కాలువలకు మహర్దశ

## రూ.168 కోట్లతో 60 కిలో మీటర్ల కాలువలకు సిమెంట్ కాంక్రీట్... 50వేల ఎకరాలకు సాగు నీరు



సింగూరు ప్రాజెక్టు

**పుల్‌కల్, నవంబరు 10, ప్రభాతవార్త:** సింగూరు కాలువకు (కెనాల్‌కు) మహర్ధశ పట్టుకుంటోంది. 60 కిలో మీటర్ల కెనాల్‌కు 168 కోట్లతో సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ పనులను టెండర్ పనులు పూర్తి కాగాన ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే...సింగూరు ప్రాజెక్టు కాలువకు సిమెంట్ కాంక్రీట్ పనులు పూర్తయితే 50వేల ఎకరాలకు సాగనీరు అంది పరిసర ప్రాంతా సస్యశామలం కావడం తద్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు ఎడమ, కుడి కాలువలు 60 కిలో మీటర్లు ఉండగా సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ ఏర్పాటుకు ప్రభుత్వం 168 కోట్ల రూపాయలను మంజూరు చేసేలా మంత్రి దామోదర్ రాజనర్సింహ చేసిన కృషి సఫలీకృతం కావడంతో ఆ ప్రాంత రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. గతంలో సింగూరు నీటిని అందోల్ రైతుల పంటల సాగుకు అందించాలన్న డిమాండ్‌తో మంత్రి దామోదర్ రాజనర్సింహ దీక్ష చేపట్టిన విషయం పాఠకులకు విధితమే. అప్పట్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా 89.99 కోట్ల రూపాయలతో కాలువలకు శంకుస్థాపన చేసి పనులను పూర్తి చేయించి చెరువులను నింపిన ఘనత దామోదర్ రాజనర్సింహకే దక్కుతుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. జిల్లాకే తలమానికంగా ఉన్న సింగూరు ప్రాజెక్టు నీటితో పంటలు పండి ఈ ప్రాంతం సస్యశామలం కావడం ఖాయమని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాలువలకు సిమెంట్ కాంక్రీట్ పనుల కోసం టెండర్ నిర్వహించేందుకు ప్రభుత్వ అనుమతులు రావాల్సి ఉంది. టెండర్ పనులు పూర్తయితే నిర్మాణ పనులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ శ్రీకారం చుట్టనున్నారు. కాంగ్రెస్ హయాంలోనే సింగూరు ప్రాజెక్టు గురించి పట్టించుకున్న దాఖలాలు, చేసిన అభివృద్ధి కానవస్తుందని ఈ ప్రాంత రైతులు అంటున్నారు.

### కాలువల నిర్మాణం మంత్రి దామోదర్ చొరవతోనే...

సింగూరు నీరు అందోలు ప్రజల సాగు, తాగుకు అందించాలన్న డిమాండ్‌తో 2003లో దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో జోగిపేటలో 102 రోజులు నిరాహార దీక్షలు నిర్వహించిన విషయం పాఠకులకు విధితమే. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అప్పటి సిఎ వైఎస్ఆర్ 2006లో కాలువల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించి పనులకు శ్రీకారం చుట్టారు. 2014 ఎన్నికల కంటే ముందు మంత్రిగా ఉన్న దామోదర్ రాజనర్సింహ ట్రయల్ రన్ నిర్వహించి చెరువులను నీటితో నింపారు. అప్పట్లో కాలువల నిర్మాణం పనులు పూర్తి కాగా దశాబ్ద కాలం తరువామ మరో మారు మంత్రిగా ఉన్న దామోదర్ రాజనర్సింహ కృషి ఫలితంగానే కాలువకు సిమెంట్ కాంక్రీట్ పనులు ప్రారంభం కానున్నాయి.

### 60 కిలో మీటర్లు-168 కోట్లు...

సింగూరు ప్రాజెక్టు నుంచి ఎడమ, కుడి వైపుల 60 కిలో మీటర్ల మేరకు తీసిన కాలువలకు కాంక్రీట్ చేయించే విషయంలో దశాబ్ద కాలం రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్‌కు మతికి రాకపోవడంతో కాలువలు మట్టితో కూరుకుపోవడం, ముళ్ల పొదలు, చెత్తాచెదారం చేరడంతో సాగు నీరు పంటలకు అందకుండా పోయే పరిస్థితి నెలకొనడంతో మంత్రి దామోదర్ రాజనర్సింహ కాలువలకు సిమెంట్ కాంక్రీట్ చేయించేందుకు నడుం బిగించారు.

### 101 చెరువుల-50వేల ఆలయకట్టు...

సింగూరు ప్రాజెక్టు నీటిని సాగుకు అందించేందుకు రెండు వైపుల 60 కిలో మీటర్ల మేర కాలువలకు చౌటకూరు, పుల్‌కల్ మండలాల పరిధిలోని 48 కిలో మీటర్లు కాలువను తీయగా కాలువల కింద 150 చెరువుల ఉండగా, అందులో 95 చెరువులను ప్రాజెక్టు నీటితో నింపుతున్నారు. ఎడమ కాలువ కింద 37500 ఎకరలు, 95 చెరువుల కింద 10వేల ఎకరాల ఆయకట్టు భూములు ఉన్నాయి. కుడి వైపు ప్రధాన కాలువ మునిపల్లి, సదాశివపేట మండలాల పరిధిలోని 12 కిలో మీటర్ల మేరకు కాలువలు తీయగా 2500 ఎకరాల ఆయకట్టు ఉండగా 6 చెరువుల కింద 100 ఎకరాల భూములకు సాగునీరు అందనుంది.



సింగూరు ప్రాజెక్టు కాలువ

# కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### మెదక్ జిల్లా కలెకర్ రాహుల్‌రాజ్



ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తదితరులు

**నర్సాపూర్ నవంబర్ 10. ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మరంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంభ సర్వేను ఎన్యుమరేటర్‌లు పకడ్బందిగా నిర్వహించాలని, ఈ సర్వే పై నిర్లక్ష్యంగా ఉండకుండా ఇంటింటి సర్వేలో అన్నివివరాలు సేకరించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సూచించారు. ఆదివారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంభ సర్వే ప్రక్రియను ఆయన క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎన్యుమరేటర్‌లు వివరాలు సేకరించే ఫారంలలో నమోదు చేసె విదానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలని పేర్కొంటు పలు సూచనలు సలహాలను ఇచ్చారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ దేశంలోనే ప్రప్రధమంగా చేపట్టిన ఈ ఇంటింటి కుటుంభ సర్వేలో ప్రతి ఒక్క కుటుంభం పాల్గొనే విదంగా ప్రతి రోజు ప్రజలనుచైతన్య పరిచే విదంగా విసృత ప్రచారం చేయాలన్నారు. ఏ ఇంటిని కూడ వదలకుండా పకడ్బందిగా నిర్వహించాలని సూచించారు. అదేవిదంగా ఎన్యుమరేటర్‌లకు అవగాహన కల్పించి అవగాహనవచ్చె వరకు సూపర్‌వైజర్‌లు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి రోజు సర్వే పూర్తి కాగానే సాయం త్రం 5 గంటలకు గూగుల్ షీట్ లో అప్లోడ్ ప్రారంబించాలన్నారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు పూర్తి సర్వే సమాచారాన్ని జిల్లా కేంద్రానికి పంపించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. ఈ సందర్బంగా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటంభ సర్వేను ఆయన పరిశీలి చడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిఫల్ కమీషనర్ రామకృష్ణారావు ,మున్సిఫల్ మేనేజర్ మధుసూధన్, ఆర్ఐలు, సిబ్బంది, ఎన్యుమ రేటర్ లు తదితరులు పాల్గొన్నారు.

### సర్వేను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ క్రాంతి



గొంగ్లూర్‌లో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

**పుల్‌కల్, నవంబరు 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొంగ్లూర్ గ్రామంలో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే పనులను జిలాన కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదివారం పరిశీలించారు. సర్వే సక్రమంగా పూర్తయ్యేందుకు కుటుంబ సభ్యులు తమ వంతు ఎన్యుమరేటర్లకు సహకరించాలని జిల్లా ప్రజలకు కలెక్టర్ సూచించారు. సర్వే పనులు పూర్తయితే ప్రభుత్వానికి ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులపై స్పష్టమైన అవగాహన కల్గుతుందని, ఫలితంగా ప్రభుత్వ పథకాల రూపకల్పనలో గణనీయమైన మార్పులు చేయడం సాధ్యమవుతుందని, అందుకు ప్రతి ఒక్కరు సర్మేలో పాల్గొనాలని జిల్లా ప్రజలకు కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు.

### సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ మహ్మద్ హమీద్



**హుస్నాబాద్‌రూరల్, నవంబరు10, ప్రభాతవార్త** సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ మహ్మద్ హమీద్ అన్నారు. ఆదివారం రోజున రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హుస్నాబాద్‌లో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే సరలిని ఆయన సంద ర్శించి పరిశీలించారు. సర్వే నిర్వహిస్తున్న ఇన్యూమరేటర్స్ ప్రజలు చెప్పిన సమాదానాలను తప్పులు లేకుండా రికార్డు చేసుకోవాలని సూచించారు. అనంతరం పట్టణంలోని మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. తహసీల్ధార్ రవిందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జు న్‌గౌడ్, మండల ప్రజా పరిషత్ అధికారి మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన కార్మికుడు

**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 10 ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం మల్కాపూర్, ముచ్చర్ల గ్రామాల పరిధిలోని అట్టల కంపెనీలో శనివారం జరిగిన ప్రమాదంలో ఒక కార్మికునికి ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ విషయంపై కంపెనీ ప్రతినిధిని వివరణ కోరగా చిన్న ఘటన జరిగిందని, ప్రస్తుతం బాగానే ఉన్నాడని అన్నారు. ఈ విషయం తన దృష్టికి రాలేదని ఎస్ఐ సుభాష్ తెలిపారు.

## ధాన్యం ఖాళీ కావడం లేదంటూ రైతుల ధర్నా



రైసు మిల్లు ముందు ఆందోళనకు దిగిన రైతులు

**పాపన్నపేట, నవంబరు 10, ప్రభాతవార్త:** రైస్ మిల్లులో సకాలంలో వరి ధాన్యం ఖాళీ కాకపోవడంతో కొనుగోలు కేంద్రాల్లో నిల్వలు పేరుకుపోతున్నాయని రైతుల ఆందోళనకు దిగిన సంఘటన మండల పరిధిలోని పొడిచన్‌పల్లిలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి కొనుగోలు చేసి ధాన్యం స్థానిక బాలాజీ వీరభద్ర రైస్ మిల్లులకు 3 రోజుల క్రితం కేటాయించారు. మిల్లులో 8మంది హమాలీలు మాత్రమే ఉండటంతో ధాన్యం దించుకోవడం ఆలస్యం అవుతోంది. అయితే రెండు రోజులుగా 5 లారీలు మిల్లు వద్దే నిలిచి పోవడంతో కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకాలకు ఇబ్బంది ఏర్పడింది. దీంతో రైతులు మిల్లులో మొదలు తమ గ్రామానికి చెందిన ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైసు మిల్లు ముందు రోడ్డుపై అన్నదాతలు ఆందోళనకు దిగారు. రోడ్డుపై చెట్ల మొదళ్లు వేసి నిప్పంటించి నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని రైతులకు నచ్చచెప్పి ఆందోళన విరమించుకునేలా చేశారు. రైసు మిల్లు యజమాని రమేష్ ఇతర ప్రాంతాల నుంచి హమాలీలను రప్పించి లారీలోని ధాన్యంను ఖాళీ చేయించారు.

## రాజకీయం కోసం రాలేదు... గౌడన్నల ఇబ్బందులను తొలగించేందుకు వచ్చాను

### కేంద్ర రక్షణశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**హుస్నాబాద్‌టౌన్, నవంబరు10, ప్రభాతవార్త**

ఈ ప్రాంతంలో నేను రాజకీయం చేయడానికి రాలేనని..ఈ ప్రాంత గౌడన్నల ఇబ్బందులను తొలగించాలనే ఉద్దేశంతో వచ్చానని కేంద్ర రక్షణశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదివారం రోజున పొట్లపల్లి గ్రామంలో గతంలో ప్రమా దవశాత్తు అగ్ని ప్రమాదంలో తాటి, ఈత చెట్లు కాలిపోయిన సందర్భంలో గౌడన్నలపు పరామర్శించిన ఆయన అప్పుడు వారికి ఇచ్చిన మాట ప్రకారం తన సొంత ఖర్చులతో తాటి, ఈత చెట్లకు నీరు పట్టేందుకు 4బోర్లు వేయించారు. వేయించిన బోర్లతో పాటు రాత్రి సమయంలో తాటి చెట్ల వద్దకు వెళ్లేందుకు లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసి వాటిని ఆదివారం రోజున ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఇక్కడికి వచ్చిన సందర్భంలో గౌడన్నల సమస్య తెలుసుకుని ఇచ్చిన మాట మేరకు బోరు బావులతో పాటు విద్యుత్ సిస్టం, ముండ్ల పొదలను సైతం తొలగించా మన్నారు. ఈ ప్రాంతంలో తాను రాజకీయం చేసేందుకు రాలేనని చమత్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బండి సంజయ్ గౌడన్నలు ప్రేమతో పోసిన కల్లును తాగి వారి కుటుంబ సభ్యులతో భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే నదిశ్వర్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి, ఎఫ్‌సిఐ డైరెక్టర్ శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, నాయకులు లక్ష్మన్ ,చందు, లక్కిరెడ్డి తిరుమల, బొమ్మగాని సతీష్, పార్టీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్‌తో పాటు తదితరులు ఉన్నారు.



బోరు మోటర్ ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

# పెద్దచెరువు ముంపు బాధితుల సమస్యలు పరిష్కరించండి

### మంత్రికి ముంపు బాధితుల జెఎసి, రైతులు వినతి

**అమీన్‌పూర్, నవంబర్ 10 ప్రభాతవవార్త:** జిల్లా ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అమీన్ పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల సమస్యలపై జోక్యం చేసుకొని పరిష్కరించాలని అమీన్ పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల జేఏసీ, రైతులు కోరారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పెద్ద చెరువు అలుగులు, తూములు తెరిపించాలని అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితులు జేఏసీ, రైతుల ఆధ్వర్యంలో ఆదివారం అమీన్‌పూర్ పెద్ద చెరువు దగ్గర పెద్ద ఎత్తున ముంపు బాధితులు, రైతులు పాల్గొని నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పెద్ద చెరువు ముంపు బాధితులు మాట్లాడుతూ పెద్ద చెరువు అలుగు, తూములను మూసివేయడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, హైడ్రా కమీషనర్ రంగనాథ్‌లు అమీన్‌పూర్ పెద్ద చెరువు సమస్యపై దృష్టి సారించి త్వరగా పరిష్కరించాలని కోరారు. గతంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి సమస్యను వివరించడం జరిగిందని, దీనికి గాను సానుకూలంగా స్పందించారని తెలిపారు. ప్రభుత్వ రికార్డు ప్రకారం చెరువు విస్తీర్ణం 93.5 ఎకరాల ఉండగా, నేడు 465 ఎకరాలు విస్తరించిన అలుగులు, తూములు ముసివేయడంతో మాకు సంబంధించిన 20 అవుట్‌లు, మెట్ట, పట్టా భూముల్లోని ఫ్లాట్స్ అన్ని కూడా చెరువు మురుగు నీటితో మునిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని 2017లో అనేకమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు. ఇరిగేషన్ అధికారులు స్పందించి పెద్ద చెరువు అలుగులను, తూములను తెరిపించి మురుగు నీరు బయటకు విడుదల చేసేవరకు తమ నిరాహార దీక్ష కొనసాగుతుందని పెద్ద చెరువు బాధితులు తెలిపారు. ఈ నిరాహార దీక్షలో జేఏసీ చైర్మన్ చిరునామా సత్యనారాయణ, రామరెడ్డి, బ్రహ్మానందరావు, వేణు, విజయ్ కుమార్ రెడి, సంజయ్ కుమార్, కృష్ణ కుమార్, టీవీ రావు, గోపాల్ రావు, రామారావు, గిరిధర్ రావు, కృష్ణంరాజు, జీవ, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.





నిరాహార దీక్ష చేస్తున్న అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితులు

## బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

-దేశబోయిని నర్సింలు

**గజ్వేల్‌టౌన్,నవంబరు 10 (ప్రభాతవార్త):**బాల్య వివాహాలను నిర్మూలిద్దాం, బాలల బంగారు భవిష్యత్తు కాపాడుదామని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యుడు, జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింలు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను అందరికీ అవగాహన కలిపంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా బాల్య వివాహానాలు ఇంకా జరగడం బాధాకరమని, బాల్య వివాహాల నిర్మూలనకు టోట్ ఫ్రీ నెం.1098కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకు వివాహం చేస్తే పెళ్ళి కుమారునికి వారి తల్లిదండ్రులకు పెళ్ళిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మైనర్ బాలికలతో పెళ్ళి చేసుకొని సంసారం చేసే వారిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి పది సంవత్సరాల జైలుశిక్ష పడే అవకాశం ఉంటుందని తెలిపారు.

### ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 10 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే) మెదక్ పట్టణంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం 9వ వార్డులో మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. పట్టణంలో సర్వే నిర్వహణ పర్యవేక్షణలో భాగంగా ఎన్యుమరేటర్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి గారు, మేనేజర్ భవాని,యుడిఆర్ఐ జానయ్య, మెప్మా టీఎంసీ సునీతలు చైర్మన్ ఇంటికి వెళ్లడం జరిగింది. ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం రూపొందించిన వివిధ వివరాలను చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ ఎన్యుమరేటర్, మున్సిపల్ అధికారులకు వివరించడం జరిగింది. అదేవిధంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను పట్టణంలో ప్రతి ఇంటి నుండి సేకరించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ సూచించారు. పట్టణ ప్రజలు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సహకరించి వారి కుటుంబ వివరాలను అందించాలని కోరారు.

## సర్వేకు ప్రజలు సహకరించాలి

-తహశీల్దార్ గ్రేసీబాయి

**పెద్దశంకరంపేట, నవంబర్ 10 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలని పెద్దశంకరంపేటతహశీల్దార్ గ్రేసీబాయి అన్నారు. ఆదివారం పెద్దశంకరంపేటతో పాటు మండల పరిధిలోని కమలాపూర్ గ్రామంలో సర్వే తీరును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటి సర్వే చేస్తున్న అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సమగ్ర సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా సక్రమంగా నమోదు చేయాలన్నారు. పెద్ద శంకరంపేటలో ఇంటింటి సర్వేలో భాగంగా సంబంధిత అధికారులు ఇంటింటికి వెళ్లి యజమాని వివరాలను, కుటుంబ సభ్యుల వివరాలను సంబంధిత పత్రంలో నమోదు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

-టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి



కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి

**గుమ్మడిదల, నవంబరు 10 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వివరాల సేకరణ నిమిత్తం ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతిలో భాగంగా సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కులగణనతో ప్రభుత్వానికి పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు. తద్వారా పథకాలు, కార్యక్రమాల అమలుకు ప్రభుత్వానికి ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఇంటికి వచ్చే సర్వే బృందాలకు సమగ్ర వివరాలను అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల తాజా మాజీ ఉప సర్పంచ్ విజయ్ కుమార్, నాయకులు సూరారం మహేష్, ఆగం రాజు, నర్సింలు, మల్లేష్, కృష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి హరీష్ రావుకు ఘనంగా తేనేటి విందు

-బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



తేనేటి విందులో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు

**గుమ్మడిదల, నవంబర్ 10 ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల కేంద్రంలోని సిజీఆర్ ట్రస్ట్ అధినేత, బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి నివాసంలో సాయంత్రం ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాసేపు పార్టీ నాయకులు, కార్యకర్తలతో ముచ్చటిస్తూ ఫోటోలు దిగారు. ఎప్పటికప్పుడు నూతన ఉత్సాహంతో ముందుకు సాగాలని, రైతులకు అండగా నిలవాలని నాయకులు, కార్యకర్తలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహా రెడ్డి, జిల్లా నాయకులు వెంకటేశం గౌడ్, సంతోష్ రెడ్డి, నక్క వెంకటేష్ గౌడ్, చిమ్ముల నరేందర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, కొత్తపల్లి వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ జిన్నారం మండల అధ్యక్షుడు రాజేష్ పాల్గొన్నారు.

# రైతులకు 48 గంటల లోపు ధాన్యం బిల్లులు చెల్లిస్తాం

### జిల్లాలో ఇప్పటి వరకు 18 వేల 700 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్



**నర్సాపూర్ నవంబరు 10. ప్రభాతవార్త:** జిల్లాలో ఇప్పటి వరకు 18 వేల 700 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందని అదేవిదంగా ధాన్యం అమ్ముకున్న రైతులకు 48 గంటల లోపు ధాన్యం బిల్లులు చెల్లించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో బాగంగా నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 18 వేల 700 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేశామని అన్నారు. ఈ మేరకు రైతులనుండి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ శరవేగంగా జరుగుతుందని అన్నారు.ఈ కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా సమస్యలున్నాయా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఇందకు నిర్వాహకులు ఎలాంటి సమస్యలు లేవని కలెక్టర్ కు తెలిపారు. ప్రతి రోజు కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని ఎప్పడికప్పుడు రైస్‌మిల్లులకు పంపించాలన్నారు.అకాల వర్షాలు లేనందున వాతావరణం పూర్తి స్థాయిలో అనుకూలంగా ఉన్నందున ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ మేరకు ఈ కేంద్రాల్లో రైతులకు అన్నివసతులు కల్పించాలన్నారు. ధాన్యం సేకరణకు సంబందించిన గన్నీ బ్యాగులు, లారీల కొకత వంటి వి ఉంటే తమ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. కాగా సన్నరకం, దొడ్డురకం ధాన్యం ను వేరు వేరుగా సేకరణ చేయాలన్నారు.నిభందనలకు అనుగుణంగా రైతులకు 48 గంటల లోపే దాన్యంబిల్లులు చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ రాహుల్‌రాజ్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిఫల్ కమీషనర్ రామకృష్ణారావు. పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్ ,కొనుగోలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పాలనలో..

### దళిత బంధు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఎందుకు ఇవ్వలేదు..?

-కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరెల్లి అనిల్

**కొల్చారం, నవంబరు 10 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో రెండు రోజుల క్రితం శనివారం రైతు గర్జన అనే సభలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ రుణమాఫీ కాలేదు, రైతు భరోసా రాలేదు చెప్పారని, 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కొల్చారం మండలంలో దళిత బంధు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఎందుకు ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరెల్లి అనిల్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆదివారం విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరెల్లి అనిల్ మాట్లాడుతూ రుణమాఫీ అవుతుందని, రైతు భరోసా డిసెంబర్‌లోపు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా ఏవైతే హామీలు ఇచ్చిందో వాటిని నెరవేర్చుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. మీ బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో కొల్చారం మండలంలో దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్‌లు, మూడెకరాల భూమి ఎక్కడైనా వచ్చిందో చెప్పాలని వారు హరీష్ రావుకు సవాల్ విసిరారు. కొల్చారం మండలంలో ఉన్నటువంటి దళితులను దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్‌లు, మూడెకరాల భూమి అని మోసం చేసి వాళ్ళ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసి ఏ మొఖం పెట్టుకొని కొల్చారంకు వచ్చారన్ని ప్రశ్నించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ధర్నాలు, రాస్తారోకోలు చేసి జైలుపాలై, ప్రాణ త్యాగాలకు లెక్క చేయకుండా సెల్ టవర్ ఎక్కి జై తెలంగాణ అన్న మండలంలో ఉన్నటువంటి ఉద్యమకారులకు మీరు ఏమి ఇచ్చారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ నాయకులకు తెలియజేస్తున్నమన్నారు.

### ఇంటింటి సమగ్ర కుటుంభ సర్వే ను పరిశీలించిన ఎంఈవో

నర్సాపూర్ నవంబర్ 10. ప్రభాతవార్త:నర్సాపూర్ మండల పరిధిలోని లంగాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంభ సర్వేను ఆదివారం నర్సాపూర్ ఎంఈవో తారాసింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈవో తారాసింగ్ ఇంటింటి సమగ్ర కుటుంభ సర్వే ను ఎన్యుమరేటర్‌లు తప్పులులేకుండ సర్వే చేయాలన్నారు. ఈమేరకు ఎంఈవో తారాసింగ్ ఎన్యుమరేటర్‌లకు పలు సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది. ఈసర్వే కార్యక్రమంలో ఏంఐసి కోఆర్డినేటర్ సుధాకర్‌గౌడ్, ఉపాధ్యాయురాలు భవాని తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి

**బెజ్జంకి, నవంబర్ 10,ప్రభాతవార్త** అతివేగంతో వెనుక నుండి కారు ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన బెజ్జంకి క్రాసింగ్ వద్ద ఆదివారం చోటుచేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం.బెజ్జంకి మండలం గాగిళ్ళపూర్ గ్రామానికి చెందిన ఆకెన సత్తయ్య (65) తన ద్విచక్రవాహనంపై గుగ్గిళ్ళ గ్రామానికి వెళ్ళి తిరిగి స్వగ్రామానికి వస్తున్న క్రమంలో ఓ కారు సత్తయ్యను అతివేగంగా వెనుక నుండి ఢీకొట్టడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సత్తయ్య మృతికి కారణమైన కారుతో పాటు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గుర్తుకొస్తున్నాయి..

-పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో మాటా..ముచ్చట..

దుద్యాల్,నవంబర్ 10, ప్రభాతవార్త: మండల పరిధిలోని హస్నాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-1990 బ్యాచ్ విద్యార్థులు 34 సంవత్సరాల తర్వాత ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, మనమందరం పాఠశాలను వీడి దాదాపు నాలుగు దశాబ్దాలు గడుస్తున్నాయన్నారు. అక్కడక్కడ ఎప్పుడో ఒకసారి తారసపడి కలుసుకున్న అందరం ఒకే చోట మళ్లీ కలుసుకోవాలని, కలవాలని కోరిన వేదిక ఆత్మీయ సమ్మేళన వేదిక 34 సంవత్సరాల క్రితం పదవ తరగతి పరీక్షలు రాసి కొందరు పై చదువుల కొరకు వేరువేరు పట్టణాలకు మరికొందరు జీవనాధారం కొరకు ఏదో ఒక పని, వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. కొందరు ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగం చేస్తున్నారు. మరికొందరు వ్యాపార రంగాల్లో స్థిరపడి జీవనం సాగిస్తున్నారని వ్యాఖ్యానించారు.మరి కొందరు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నా చాలా సంవత్సరాల తర్వాత దాదాపుగా అందరం కలవడం చాలా ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం అలనాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ సంతోషంగా గడిపారు.

# విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలి



నర్సాపూర్‌లోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, ఇంచార్జీ అవుల రాజిరెడ్డి, సుహాసినిరెడ్డి తదితరులు

**సిఎం రేవంత్‌రెడ్డి ని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నాయకులకు లేదు**

**ఎమ్మెల్యే సునీతారెడ్డి కి ప్రొటోకాల్ పై ఉన్న శ్రద్ద అబివృద్ధిపై లేదు**

**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల హామీలు అమలు చేస్తుంది**

**జిల్లాఅధ్యక్షులు ఆంజనేయులుగౌడ్,**

**నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ అవుల రాజిరెడ్డి**

**నర్సాపూర్ నవంబర్ 10. ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వం పై విమర్శలు మాని రాష్ట్రప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధికి. సంక్షేమ పథకాలకు సహకరించాలని,రాష్ట్రంలో పలు అభివృద్ధి పనలు చేపడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి ని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నాయకులకు లేదనికాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల హామీలు తప్పకుండా అమలు చేస్తుందనికాంగ్రెస్‌జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ అవుల రాజిరెడ్డి అన్నారు. ఆదివారం నర్సాపూర్‌లోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలోజిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డి, రాష్ట్రనాయకులు, సోమన్న గారి రవిందర్‌రెడ్డి, పి ఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ లతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.

ఈసమావేశంలో పాల్గొన్నవారు మాట్లాడుతూ రాష్ట్రముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నాయకులకు లేదన్నారు.

ఎమ్మెల్యే సునీతారెడ్డి కి ప్రొటోకాల్ పై ఉన్న శ్రద్దనర్సాపూర్ నియోజక వర్గ అభివృద్ధి పై లేదన్నారు.కాంగ్రెస్ పార్టీలో అన్ని పదవులు అనుభవించి కాంగ్రెస్‌పార్టీకి ద్రోహం చేసిందని విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ 9 న్నర పాలనలో ఇచ్చిన హామీలు ఎంత వరకు నెరవేర్చారో చెప్పాలన్నారు. దళిత ముఖ్యమంత్రిని చేస్తానని, దళితులకు 3 ఎకరాల భూమి, డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు ,రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేశారాఅని వారు ప్రశ్నించారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా తెలంగాణా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టటం కట్టారని దీంతో అధికారం చేపట్టామన్నారు., ఈమేరకు అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలల లోపే ఇచ్చిన 6 గ్యారంటీల హామీలు ఉచిత బస్సు, ఉచిత గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు తో పాటు 2 లక్షల వరకు రైతుల రుణమాఫీ వంటి పథకాలు అమలు చేశామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల ను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే సునీతారెడ్డి లు లేనిపోని విమర్శలు చేస్తుండటం సరికాదన్నారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తె ఊరుకునేది లేదని వారుహెచ్చరించారు .ఇప్పటికైనా ప్రతి పక్ష హోదాలో ఉన్న బిఆర్ఎస్‌నాయకులు కాంగ్రెస్ పై విమర్శలు మానుకొని అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు సహకరించాలని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీజిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాత, వెల్దూర్థి మండల నాయకులు నరేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్త, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లేషం, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షక్షులు రిజ్వాన్, రుస్తుంపేట మాజీ ఎంపిటిసి అశోక్, నాయకులు సుధీర్‌గౌడ్, దొంతి రవి, రాధాకృష్ణాగౌడ్, సురేష్‌నాయక్, హకీమ్, కమలా పూల్‌సింగ్, ఎద్దు మల్లేష్ యాదవ్, శ్రీశైలంయాదవ్, మైనార్టీ నాయకులు రశీద్, అజ్మత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హరీష్ రావు, ఎమ్మెల్యే సునితా రెడ్డిలు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రగా ఖండిస్తున్నాం

**-పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అప్పుల కుప్పలా తెలంగాణ**

**-కొల్చారం మండల అబివృద్ధికి మీరు ఏం చేశారు**

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేష్ గౌడ్**

**కొల్చారం, నవంబరు 10 ప్రభాతవార్త:** కొల్చారం మండల కేంద్రంలో రైతు గర్జన ధర్నాలో మాజీ మంత్రి హరీష్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిలు సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం కొల్చారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర స్వపరిపాలనలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఎంత మందికి కల్పించారని ప్రశ్నించారు.

నిధులు,నీళ్ల, నియమాకాలపై మొదలైన ఉద్య మాన్ని తన స్వప్రయోజనాల కోసం అమాయకమైన తెలంగాణ ప్రజలను ఉద్యమంలో ఉసిగొల్పి వారి బలిదానాలపై పునాదులు వేసుకొని తొమ్మిదేళ్ల రాజ్యమేలిన మీరు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాట్లాడే నైతిక హక్కు మీకు లేదని ఆరోపించారు. ఏనాడు నిధులు, నిరుద్యోగులు, తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఆలోచించకుండా తన కుటుంబ భోగభాగ్యాల కోసం, పదవుల కోసం ఆరాటపడ్డ చరిత్ర మీ బీఆర్ఎస్ చరిత్ర అని, మీరా మా ప్రభుత్వం పై బురద చల్లేది అన్నారు. తెలంగాణ తల్లి సోనియమ్మ తెలంగాణ ఇవ్వకుంటే ఈ రోజు ఇప్పటివరకు అనుభవించిన మీ పదవులు గాని,



విలేకరులతో మాట్లాడుతున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్

హోదాలు గాని, ఆస్తులు గాని, ఎక్కడివని ప్రశ్నించారు. ఖబర్దార్ హరీష్ రావు జిల్లా ఇంఛార్జి మంత్రిగా ఉండి నర్సాపూర్ అసెంబ్లీకి ఒరగబెట్టిందేమి లేదని విమర్శించారు. నీ మొసలి కన్నీరుకి ఏ రైతు గాని, ఏ నిరుద్యోగి గాని, ఏ తెలంగాణ మేధావి గాని, తెలంగాణ అభిమానులు గాని ఎప్పుడూ కూడా నమ్మరని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, మీ కేసీఆర్ నాయకత్వాన్ని నమ్ముకుని మిమ్మల్ని గెలిపించి తొమ్మిదేళ్ల అధికారమిచ్చిన ప్రజలకు మీరు ఏం చేశారని మేము అడుగుతున్నామన్నారు. ఇదే కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో చిన్న ఘనపూర్ ఆయకట్టుకు 100 కోట్లు వెచ్చించి తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల వనదుర్గా మాతకు వంద కోట్ల నిధులు ఇస్తామని చెప్పిన ఆ వంద కోట్ల రూపాయలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అట్టి నిధులు ఎక్కడ ఖర్చు పెట్టారో చెప్పాలన్నారు. మీరు కొల్చారం వచ్చి ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లు ఎన్నో కట్టు కథలు అల్లి ప్రజలను మభ్యపెట్టడానికి ఎన్నో మాయమాటలు చెప్పి మీ కార్య క్రమాన్ని కొనసాగించారని, ఒకటి మాత్రం గుర్తు పెట్టుకో ఇప్పుడున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీలో మంత్రి హోదాలో కొల్చారం మండలంలో తెలంగాణ ఉద్యమ సమయంలో ఎక్కడికక్కడ పోలీసులను అడ్డు పెట్టి ఉద్యమ నాయకులను, ఉద్యమం చేసే ప్రజలను, ఉద్యోగులను అరెస్టు చేసి రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన సంగతి మీకు గుర్తు లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్, కొల్చారం మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రమ్, కొల్చారం గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీశైలం, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగిపేట విఠల్ గౌడ్, పట్లోరి అనిల్ కుమార్, వరిగుంతం మాజీ సర్పంచ్ శ్రీకాంత్, స్వామి, అప్పాజీపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఫహజ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరిగే కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వలస కూలీలతో రైతన్నకు ఊరట భయపెడుతున్న తుఫానులు

### తేమ ఉందంటూ సిసిఐలో కొర్రీలు
### దళారుల వద్ద మోసపోతున్న రైతన్నలు

**మాద్గుల, నవంబర్ 9,ప్రభాతవార్త :** ఎన్నో ఆశలతో పతిసాగు చేసిన రైతులను దిగుబడి ఆందోళనకు గురి చేసింది. మరోవైపు చేతికొచ్చిన పంటను ఏరేందుకు కూలీల కొరత వేధించింది. ఈ పరిస్థితుల్లో ఆంధ్రా ప్రాంతం నుంచి వలస వచ్చిన కూలీలతో పత్తి రైతులకు కాస్తా ఊరట లభించింది. జిల్లాలో రైతులకు పత్తిఎరడానికి రైతులు సాగు కంటే రెట్టింపు ఇబ్బందులు పడుతున్నారు. ఆంధ్రాప్రాంతంలోని కర్నూలు, గుంటూరు, ప్రకాశం, అనంతపురం, ప్రాంతాల నుంచి ముందుగా అడ్వాన్స్‌లు చెల్లించి కూలీలను రప్పిస్తున్నారు. పత్తిఏరడానికి వచ్చిన వారికి సౌకర్యాలు కూడా కల్పిస్తున్నారు. దీంతో పాటు వానాకాలం సీజన్‌లో వరినాట్ల కోసం వచ్చిన బీహార్, ఛత్తీస్‌గఢ్, బెంగాల్ కూలీల్లో కొందరు పత్తి ఎరడానికి మండలం లోనే ఉండిపోయారు. వలస కూలీలతో రైతులకు వెసులుబాటు కలిగినా పత్తి ఎరడానికి గతంలో కంటే ఎక్కువగా డిమాండ్ చేస్తున్నారు. గతేడాది కిలో పత్తి ఏరితే రూ.8 నుంచి 10చెల్లించే వారు. ప్రస్తుతం కిలోకు రూ.12కు పైగా ఇస్తున్నారు. పొరుగు గ్రామాల నుంచి కూలీలు వస్తే రవాణా చార్జీలు అదనంగానే చెల్లించాల్సి వస్తోంది. ఒక్కో కూలీ రోజుకు 100 నుంచి 150 కిలోల వరకు పత్తి ఏరుతున్నారు. దాదాపు రూ.1000 నుంచి రూ.2000 వరకు సంపాదిస్తున్నారు. ప్రస్తుతం మాద్గుల మండలానికి ఆంధ్రా నుంచి దాదాపు 2వేల మంది కూలీలు వచ్చారు.పత్తి సాగు దిగుబడి సాగు ప్రారంభంలో వర్షాభావ పరిస్థితులు ఇబ్బందులు పెడితే ఆ తరువాత అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలకు పత్తి దిగుబడిపై ప్రభావం చూపాయి. పత్తి నల్లబారడంతోపాటు భారీ వర్షాలకు పత్తి కొట్టు కుపోయిన సందర్భాలు ఉన్నాయి. దిగుబడిపై కూడా



ప్రభావం చూపిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో 22571మంది రైతులు ఉండగా, 50400 ఎకరాల్లో పత్తి సాగు చేశారు. దిగుబడిపై ఎంతో అశలు పెంచుకున్న రైతులకు మళ్లీ అకాల వర్షాలు తుఫానుభయం వెంటాడుతుంది.

**సీసీఐ కేంద్రాలు** :పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. సీసీఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి లక్ష్యంగా పెట్టుకోని అమన్ గల్ మండలం లోని పోల్లే పల్లి, ఆకుతోటపల్లి గ్రామాలలో సీసీఐ కేంద్రాలను ప్రారంభించారు. కానీ రైతులు సీసీఐ పెట్టిన నిబంధనలు దృష్టిలో పెట్టుకొని ప్రైవేటు వ్యాపారులకు నేరుగా అమ్ముకుంటున్నారు. పత్తి క్వింటాల్‌కు మద్దతు ధర రూ. 7521 ఉండగా రూ.6500 వరకు ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. దీని ద్వారా రైతులు రూ.1500 వరకు నష్టపోతున్నారు. సీసీఐ కేంద్రాల ద్వారా పత్తిని అమ్ముకునే రైతులకు తేమ శాతం ఆధారంగా మద్దతు ధర లభిస్తుంది. సీసీఐ నిబంధనల ప్రకారం పత్తిని 8 నుంచి 12 శాతం తేమ ఉంటేనే కొను గోలు చేస్తుంది. మద్దతు ధర క్వింటాల్‌కు రూ.7521 ఉన్నా 8శాతం లోపు తేమ ఉంటేనే పూర్తి స్థాయి ధర లభిస్తుంది. తేమ శాతం పెరిగిన కొద్దీ ధర తగ్గుతుంది. 9శాతం తేమ ఉంటే రూ.7445.79, 10 శాతం ఉంటే 7370 .58, 11 శాతం ఉంటే 7295.37, 12 శాతం ఉంటే 7220.16 చెల్లించ నున్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరను ఇటీవలనే సవరించింది. గతేడాది పత్తిధర మధ్యరకం క్వింటాల్‌కు రూ.6620, పొడవు రకం రూ.7020 ఉంది. ఈసారి మధ్యరకం రూ.7121, పొడవు రకం రూ.7521కి పెంచింది. గతేడాది కంటే క్వింటాల్‌కు మద్దతు ధర రూ. 501 పెరిగింది.

**ఉపాధి లేక వలస వచ్చాం**

**దినేష్, ఎమ్మిగనూరు, ఆంధ్రా**

సొంతూరిలో ఉపాధి లేక పత్తి ఎరడానికి వలస వచ్చాం. మూడు నెలలపాటు ఇల్లంతకుంట మండలంలోనేఉండి పత్తి ఏరుతాం. ప్రతీ రోజు 80కిలోల చొప్పున ఏరుతాం. నర్సక్కపేట గ్రామానికి 150 మంది కూలీలం వచ్చాం. పత్తి ఏరే ప్రదేశానికి తీసుకెళ్లే బాధ్యత రైతులదే.

**వసతులు లేకున్నా సర్దుకుపోతాం**

**గోపమ్మ, ఎమ్మిగనూరు**

గ్రామంలోని పశువుల పాకలోనే ఉంటాం.వసతులు లేకపోయిన సర్దుకుపోతాం.ఉదయం7 గంటల నుంచి సాయంత్రం వరకు పత్తి ఏరుతాం. తెలంగాణలో పత్తిఏరడం అయిపోయిన తరువాత ఆంధ్రాలో మిర్చిఏరడానికి వెళ్తాం.

## స్వామి వారికి రెండు కిలలో వెండి బిందె

400 గ్రాముల హారతి ప్లేటు అందించిన దంపతులు



స్వామివారికి వెండి బిందెను విరాళంగా అందిస్తున్న భక్తుడు

**కొమురవెల్లి, నవంబరు 10, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయానికి రూ.2 లక్షల 50 వేల విలువ గల రెండు కిలో వెండి బిందె, 400 గ్రాముల హారతి ప్లేటు శివకుమార్ దంపతులు ఆదివారం విరాళంగా అందించారు. దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఏఈవో బుద్ది శ్రీనివాస్‌కు వెండి బిందె, ఏక హారతి అందించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవున మల్లికార్జున్‌స్వామి వారి శేషవస్త్రములు, ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు బసవేశ్వర్, టెంపుల్ గుమస్తా సిద్దయ్య తదితరలు ఉన్నారు.

## ప్రజాదరణ లేని నాయకులు విమర్శలా



విలేకరులతో మాట్లాడుతున్న కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మీ అనంద్

మండిపడ్డ కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మీఅనంద్

**సిద్దిపేట రూరల్, నవంబరు 10, ప్రభాతవార్త :** కనీస ప్రజాదరణ లేని బిఆర్ఎస్ నాయకులు అని చెప్పుకునే కాంగ్రెస్ వాదియైనా సామల్ల సాయిప్రేమ్,స్వంత లబ్ధికోసం పార్టీలో చేరిన మద్దెల నర్సింలు అనే వ్యక్తులు తమపై అసత్యపు ఆరోపణలు చేయడం సిగ్గుచేటని 37వ వార్డు కౌన్సిలర్‌సాకి బాల్‌లక్ష్మీ, కాంగ్రెస్ నాయకులు సాకి అనంద్‌లు మండి పడ్డారు.సిద్దిపేటలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమెవారు మాట్లాడారు. దశాబ్దా కాలంగా కౌన్సిలర్‌గా పని చేస్తూ వార్డును అభివృద్ది చేయడం జరుగుతుందన్నారు. హరీష్‌రావుతోనే వార్డు అభివృద్ధి జరిగిందని బిఆర్ఎస్ నాయకులు వ్యాఖ్యాలు చేయడం సిగ్గుచేటని తీవ్రంగా ఖండించారు.హరీష్‌రావు ఏనాడు దళితులు నివాసించే వార్డును పట్టించు కోలేదు ఒక్క రూపాయి నిధులు ఇవ్వలేదన్నారు. తల్లిపాలు తాగి రొమ్ము గుధినవులని విమర్శలుచేసే సాయిప్రేమ్ లాగా డబ్బులకు అమ్ముడుపోతూ ఇతర పార్టీలకు కొమ్ముకాసే నీచమైన సంస్కృతి తమకు లేదన్నారు. మైనంపల్లి హన్మంతరావు సిద్దిపేటకు వస్తే బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. సమావేశంలో పార్టీ నాయకులు గ్యాదరి భూమలింగం, గ్యాధరి మధు, గుజ్జరి రామదాస్, పిడిశెట్టి రాములు, పారక రవి, సాకి రఘు,నటరాజ్ పాల్గొన్నారు.

## బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఉరుకోం

భయంతోనే మైనంపల్లి అనుచరుల ఫోన్ కాల్స్



విలేకరులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

బిఆర్ఎస్,బిఆర్ఎస్ యువజన,విద్యార్థి విభాగం నాయకులు

**సిద్దిపేట అర్బన్,నవంబరు 10, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావుపై సిద్దిపేట పట్టణ 38వ వార్డు కౌన్సిలర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ధర్మవరం బ్రహ్మం చేసిన వ్యాఖ్యాలపై హన్మంతరావు తన అనుచరులతో ఫోన్‌లలో బెదిరింపుకాల్స్ చేపి స్తున్నారని బిఆర్ఎస్.బిఆర్ఎస్ యువజన విద్యార్థినాయకులు నిమ్మ రజనీ కాంత్‌రెడ్డి, కాముని ప్రభాకర్, పెర్క బాబు, లాల్‌కమాన్ సంతు, సామల్ల సాయిప్రేమ్‌లు మండిపడ్డారు. సిద్దిపేటలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భయంతోనే తన అను చరులతో బెదిరింపు కాల్స్ చేయిస్తున్నారని పిట్ట బెదిరింపులకు ఎవరూ భయ పడేదిలేదన్నారు. మైనంపల్లి హన్మంరావు అనుచరులు పోన్‌లో చేస్తున్న బెదిరింపులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. హరీష్‌రావు ఆదేశిస్తే హన్మంతరావును సిద్దిపేటపొలిమేరలో అడుగు పెట్ట నివ్వ మన్నారు. సీఎం మెప్పు కోసం సిద్దిపేటలో పర్యటనలు చేస్తూ ప్రశా ంతంగా ఉన్న వాతా వారణాన్ని కలుషితం చేస్తున్నారని మండిపడ్డారు. సిద్దిపేటలో జరిగిన అభి వృద్ధితో పోటీపడాలని సూచించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు, బిఆర్ఎస్ నాయకులపై ఎక్కడైనా ఎప్పు డైనా అనుచిత వ్యాఖ్యాలు చేస్తే చూస్తు ఉరుమని హెచ్చరించారు.

## పశుసంచార వాహనంలో మాత్రలు కరువు...!

ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు శ్రీనివాస్

**హుస్నాబాద్‌రూరల్,నవంబరు10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పశువుల సంచార వాహనాలు నడిపిస్తూ వాహనానికి ముగ్గురు,నలుగురు సిబ్బందిని కేటా యించిన ప్రభుత్వం పశువులకు కావాల్సిన మాత్రలు ఇచ్చేందుకు నిధులు మంజూరు చేయలేకపోతుందా అని ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు పిన్నబోయిన శ్రీనివాస్ ప్రశ్నించారు. ఆదివారం రోజునవారి లేగదూడ అనారోగ్యంగా ఉందని పశుసంచార వాహ నానికి ఫోన్ చేశానని ఫోన్ చేయగానే వాహణంలో నలుగురు సిబ్బంది వచ్చారని వచ్చి దూడను పరిక్షించి మందుల చీటి రాసి ఇచ్చి మందులు కొనుక్కో మా దగ్గర అందుబాటులో లేవు అంటున్నారని వాపో యారు. పశువులకు సేవ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక వాహనాలు, సిబ్బందిని నియమించిన ప్రభుత్వం వద్ద అనారోగ్యానికి గురైన పశువులకు మందులకు నిధులు లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విష యంలో ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదా లేక సిబ్బ ంది చేతి వాటం ప్రదర్శిస్తున్నారో ఉన్నతా ధికారులు సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఒక వేళ ప్రభుత్వం నిజంగానే నిధులు ఇవ్వకుంటే నిధులు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

**నారాయణఖేడ్,నవంబరు 10 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణంలో నూతనంగా ఏర్పాటైన ఆదర్శ బ్యాంకు సేవలను వినియోగదారులు సద్వి నియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడిన అన్నారు. ఆదివారం ఆదర్స్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ బ్యాంకును ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి చేతుల మీదుగా ప్రారం బి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్ట ణం లో నూతనంగాబ్యాంకు ప్రారంభించడం ఎంతో సంతో షకర మన్నారు. బ్యాంకుసేవలను ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని అన్నా రు. అనంతరం బ్యాంకు సీఈఓ వెంకటరమణ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.భోజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తాహేర్‌అలీ, రమేష్‌ఛౌహన్, సద్దాంహుస్సేన్, శంకర్ ముదిరాజ్, ముంతాజ్, జైపా ల్‌రెడ్డి, గౌస్ చిస్తి, కోంగరి దిలిప్‌రెడ్డి, ఎన్.ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు రాజు, మోహన్‌నాయక్ బ్యాంకు మేనేజర్ నవిన్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల సాధనకై ఏఐటియూసి నిరంతరం పోరాటం

పిఎఫ్ ఆఫీసును తరలిస్తే ఆందోళనలు చేస్తాం
ఏఐటియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : బాలరాజ్

**సిద్దిపేట,నవంబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి :** బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకు ఏఐటియూసి నిరంతరం పోరాడుతుందని ఏఐటియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం బీడీ కార్మిక సంఘం రెండో మహా సభలుజిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిరంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏఐటి యూసి అనేక పోరాటాలు నిర్వహించి కార్మికులకు హక్కులు సాధించిన ఘనత ఏఐటియూసికే దక్కుతుందన్నారు. వెట్టి చాకిరికి గురువుతున్న బీడీ కార్మికులకు కనీస వేతనం జీవో అమలు చేయాలని బీడీ కార్మికుల ఖాతాలో కూలీ డబ్బులు వేసే విధానం నిలిపివేసి పాత పద్దతి ప్రకారం కార్మికులకు నేరుగా నగదు పంపిణీ అమలుపర్చాలని అర్హులైన కార్మికులకు ఇండ్లు, ఇంటి స్థలం కోసం రూ.10 లక్షల ఆర్థిక సహాయం అదించాలని బీడీ పరిశ్రమపై పలుమార్లు పెంచుతున్న జీఎస్టీ పన్నునలను వెంటనే తగ్గించాలన్నారు. బీడీ కార్మికులకు నెలకు 26 రోజుల పని కల్పించడంతో సరిపడాతుని కాదు తంబాకుదారం తదితర ముడి సరుకుకంపెనీ సరఫరా చేయాలన్నారు. ఎన్ని కల సమయంలో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయా లన్నారు. సిద్దిపేటలోని పిఎఫ్ ఆఫీసును ఎట్టి పరిస్థితుల్లో తరలి ంచొద్దని తరలిస్తే ఆందోళనలు చేస్తామన్నారు. బీడీ కార్మికులకు కనీస పెన్షన్ రూ.5 వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో




సిద్దిపేట సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ఏఐటియూసి అనుబంధ బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు గోవర్ధన్, సుతారి రాములు, ఎం.డి.ముక్రం, కిష్టపురం లక్ష్మ ణ్, అందె అశోక్, దీకొండ శ్రీనివాస్, బెక్కంటి సంపత్, ఈరి భూమయ్య, వలబోజు నరసింహచారి, హరికృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రెవేన్యూ అధికారులను అడ్డుకున్న రైతులు

సమాచారం ఇవ్వకుండా సర్వేకు ఎలా వచ్చారని నిలదీత



కేంద్ర మంత్రికి వినతి పత్రం అందిస్తున్న రైతులు

**అక్కన్నపేట,నవంబరు10,ప్రభాతవార్త :** మండలంలోని చౌటపల్లి గ్రామంలో ఇండస్ట్రీయల్ ఏర్పాటుకు ఆదివారం రోజున వచ్చిన రెవేన్యూ అధికారులను గ్రామస్థులు అడ్డుకున్నారు.తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎలా వచ్చి సర్వే చేస్తారని నిలదీశారు.గ్రామంలో 312 సర్వే నంబర్‌లో అధికారులు ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు సర్వే నిర్వహిస్తున్నారని సుమారు వంద మంది రైతులు అక్కడకు చేరుకుని తమ తాత ముత్తాల నుండి వార సత్వంగా వస్తున్న భూముల్లో అక్రమంగా చొరబడి పార్కు ఏర్పాటు చేయడం సమంజసం కాదన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వారమని చెప్పి ప్రభుత్వమే తమను గుర్తించి ఇచ్చిన భూములను మళ్లీ ఎలా లాక్కు ంటారని ప్రశ్నించారు.ఇదే భూమిలో వ్యవసాయం చేసుకుంటూ వారి కుటు ంబాలను పోశించుకుంటున్నామని ఇప్పుడు ఈ భూములు లాక్కుంటే కుటు ంబాన్ని ఎలాపోశించుకోవాలని ప్రశ్నించారు.తమ పొలాలలోకి ఏఅధికారి అడు గు పెట్టకూడదని వేడుకున్నారు. మళ్లీ వస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చ రించా రు. అధికారులను అడ్డుకున్న వారిలో 312 సర్వే నంబర్ రైతులతో పాటు అఖిలపక్షనాయకులు జంపయ్య,వెంకటయ్య, రాజయ్య, రంగారావు, రాజయ్య, కుమారస్వామి,రమేష్‌తో పాటు ఉన్నారు.

**కేంద్ర మంతిని కలిసిన రైతులు...**

ఆదివారం రోజున చౌటపల్లి గ్రామంలో ఒక ప్రయివేట్ కార్యక్రమానికి హాజరైన కేంద్ర రక్షణశాఖ సహాయ మంత్రికి 312 సర్వే నంబర్‌లో భూములు ఉన్న రైతులు కలిశారు.ఈ సందర్భంగా గ్రామంలో తమ భూములు లాక్కుని ఇండస్ట్రీయల్‌పార్క్ ఏర్పాటుచేయాలని చూస్తున్నారని,ఈ భూములు లాకుంటే తమకు బతుకు దెరువు లేదని తమగోడును వెల్లబోసుకుని వినతి పత్రాన్ని అందజేశారు.ఈ విషయంలో స్పందించిన కేంద్రం మంత్రి సంజయ్ పూర్తి వివరాలను తెలుసుకుని వారికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కోహెడ,నవంబరు10,ప్రభాతవార్త :** కోహెడ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా సోమవారం రోజున బ్రహ్మంగారి గుడి వద్ద గల 11కేవి,ఎల్‌టి లైన్ షిఫ్టింగ్ పనులు జరుగుతాయని,కావున విద్యుత్ సరఫరాను ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిలిపివేయడం జరుగుతుందని ఎస్పిడిసిఎల్ ఏఈ(అసిస్టెంట్ ఇంజనీర్) బి మనోజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.కావునబస్వాపూర్ విద్యుత్ వినియోగదారులుఇందుకు సహ కరించాలని విడుదల చేసిన ప్రకటనలో కోరారు.

## ముంగి చౌరస్తాలో మెఘా వెహికల్ చెకింగ్

**న్యాల్‌కల్, నవంబరు 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముంగి చౌరస్తా (గంగ్వార్-అల్లాదుర్గం రోడ్డు)లో ఆదివారం పోలీసులు వాహనాలను తనిఖీ నిర్వహించారు. వాహనాల పత్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో రూరల్ సిఐ జక్కుల హనుమంతు, హద్నూర్, రాయికోడ్, ఝరాసంగం పోలీసు ఠాణాల ఎస్ఐచల్లారాజశేఖర్, నారాయణ, నరేష్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## న్యాల్‌కల్‌లో సమగ్ర కుటుంబ సర్వే

**న్యాల్‌కల్, నవంబరు 10, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గ్రామంలోని ఇండ్ల కాడికి చేరుకుని కుటుంబ సభ్యుల వివరాలను సేకరిస్తున్నారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్‌పాఠశాల ప్రధానోపాధ్యాయులు సచ్చిదానందరెడ్డి, ఉపాధ్యా యులు శ్వేత,అంగన్‌వాడి టీచర్ మాలెపద్మ, జగదీశ్వరి పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు అఖిలేష్‌రెడ్డి

**కంగ్టి, నవంబర్ 10 ప్రభాతవార్త:** విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సంగారెడ్డి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు అఖిలేష రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిదిలోని కంగ్టి, తడ్కల్ బాలుర హాస్టల్ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంఆ ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం బోజనం వడ్డించాలని వార్డెన్‌కు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి విద్యా ర్థులకు సాయంత్రం వేళల్లో విద్యార్థులకు చదివించాలని ఆయన సూచి ంచారు. విద్యార్థులతో కలిసిభోజనం చేసి విద్యార్థులకు అడిగి సమస్యలను తెలుసు కున్నారు. ఎఎస్‌డబ్ల్యుఓ శ్రీనివాస్ ఉన్నారు.

## జాతీయ రహదారిపై కాలిపోయిన కంటైనర్

-8కార్లు బుగ్గిపాలు-2 కోట్ల నష్టం



రహదారిపై కంటేన్నర్ కాలిపోతున్న దృశ్యం

**జహీరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణ శివారులోజాతీయ రహదారిపై ఆదివారం భారీ కంటేన్నర్ కాలి పోయింది.

మహారాష్ట్రలోని ముంబాయి నుంచి హైద్రాబాద్‌కు కంటె న్నర్‌లో 8 కార్లను తరలి స్తుండగా పట్టణ శివారులోని బైపాస్ రోడ్డులో కంటెన్నరలో మంటలు చెలరేగాయి. కంటెన్నర డ్రైవర్‌పరిశీలించే లోగానే కంటెన్నర్‌తో పాటు కంటెన్నర్‌లోని కార్లు కాలిపోయాయి. విషయం తెలుస ుకున్న అగ్నిమాపక దళ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పా ప్రయత్నం చేశారు. ప్రమాదంలో 2కోట్ల రూపాయల వరకు ఆస్థినష్టం వాటిల్లిందని సమాచారం. కంటెన్నర్ డ్రైవర్ గాయాలకు గురియ్యాడు.

## ఘనంగా పిల్లల పండగ-హాజరైన ఐజి సుమతి




విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న ఐజి సుమతి

**జహీరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** శ్రామిక్ విద్యా భవన్ టీచర్స్ పేరెంట్స్ కమిటి ఆధ్వ ర్యంలో ఆదివారం పట ణంలోని ఆర్ఎల్ఆర్ పాఠ శాలలో పిల్లల పండగను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా హైద్రా బాద్ ఐజిబి సుమతి హాజరయ్యారు. పండగ కార్యక్రమానికి నియో జక వర్గంలోని ఆయా పాఠశాలల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, నృత్య పోటీలు నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు ఐజి సుమతి బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో వనస్థలిపురం రిజిస్టర్ రాజేష్ కుమార్, పండగ నిర్వాహకులు డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ శివబాబు, ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆడపడుచు వివాహానికి డ్రెస్సింగ్ టేబుల్ అందజేత

**జగదేవ్‌పూర్, నవంబరు 10 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండలకేంద్రంలోని జై భీమ్ నగర్‌కు చెందిన తుర్కపల్లి కనకయ్య కూతురు వివాహం ఆదివారం జరుగగా విషయం తెలుసుకున్న జై భీమ్ యూత్ కమిటీ సభ్యులు డ్రెస్సింగ్ టేబుల్ అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ జై భీమ్ నగర్‌లో ప్రతి ఆడపడుచు వివాహానికి తమవంతు సహాయంగా డ్రెస్సింగ్ టేబుల్‌ను అందజేస్తున్నామని తెలిపారు. జై భీమ్ కమిటీ అధ్యక్షుడు మచ్చ హరీష్, గౌరవ అధ్యక్షుడు మచ్చ మహేష్‌కుమార్, సభ్యులు గడ్డం కనకయ్య, తుర్కపల్లి అరుణ్, కోశాధికారిదినేష్, మచ్చగణేష్, దప్పుసాయి, ఆకాష్, కొమ్ము చక్రి, పరమేశ్ పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

-దేశబోయిని నర్సింలు

**గజ్వేల్ టౌన్, నవంబరు 10 (ప్రభాతవార్త):** బాల్య వివాహాలను నిర్మూలిద్దాం, బాలల బంగారు భవిష్యత్తు కాపాడుదామని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యుడు, జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింలు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసు కోవడం జరుగు తుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగ స్వాములు కావాలని తెలియజేశారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను అందరికీ అవగాహన కలిపంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా బాల్య వివా హాలు ఇంకా జరగడం బాధాకరమని, బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెం.1098కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకు వివాహం చేస్తే పెళ్ళి కుమా రునికి వారి తల్లిదండ్రులకు పెళ్ళిలో పాల్గొన్న వారిపై కఠినచర్యలు తీసు కోవడం జరుగుతుందని అన్నారు. మైనర్ బాలికలతో పెళ్ళి చేసుకొని సంసారం చేసే వారిపై పోక్సోచట్టం కింద కేసు నమోదు చేసి పదిసంవత్సరాల జైలుశిక్ష పడే అవకాశం ఉంటుందని తెలిపారు.

## సగర విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ



విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న సగర సంఘం నాయకులు

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 10, ప్రభాతవార్త :** రామాయంపేట సగర విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఆదివారం నాడు స్థానిక శ్రీ చిత్తారమ్మ దేవాలయం వద్ద ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రీయ గ్రామీణ సంస్కృతి సగర మిషన్ ఆధ్వర్యంలో ఈ ఉచిత బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. రాష్ట్ర సగర యువజన సంఘం అధ్యక్షులు మర్కు సురేష్ సగర - నవీన దంపతులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సగర పేద విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని సగర విద్యార్థులకు భ్యాగులు పంపిణీ చేసినట్లు సగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్ సగర తెలిపారు. ఈ కార్యక్రమంలో సగర యువజన సంఘం కార్యవర్గ సభ్యులు రామారపు పోచయ్య సగర, సగర సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రామారపు యాదగిరి సగర, స్థానిక సగర సంఘం అధ్యక్షులు మర్కు భూమయ్య సగర, ఉపాధ్యక్షులు దోమకొండ సిద్దరాములు సగర, కోశాధికారి రేవెల్లి సురేష్ సగర, సంఘ సభ్యులు మర్కు గంగారాం సగర, మర్కు తిర్మలయ్య సగర, దోమకొండ చిన్న సిద్దరాములు సగర, మర్కు అజేష్ సగర, రామారపు సత్యనారాయణ సగర, పొడిశెట్టి సిద్దరాములు సగర, రామారపు రాజేష్ సగర, రామారపు ఆనంద్ సగరతో పాటు సంఘ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు

**అక్కన్నపేటలో....:**

రామాయంపేట మండల పరిధిలోని అక్కన్నపేట గ్రామంలో సగర యువజన సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వగ్గు శ్రీకాంత్ సగర ఆధ్వర్యంలో సగర విద్యార్థులకు ఉచిత బ్యాగులు పంపిణీ చేపట్టారు. ఆదివారం నాడు గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద గ్రామంలోని సగర పేద విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సగర యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వగ్గు శ్రీకాంత్ సగర (చింటూ), అక్కన్నపేట గ్రామ సంఘం అధ్యక్షులు వగ్గు కృష్ణ సగర, సంఘ సభ్యులు కుమార్ సగర, రమేష్ సగర, శ్రీను సగర, పనికర్ సగర, స్వామి సగర, యాదగిరి సగర, నాగరాజు సగర, కృష్ణ సగర, సాయి సగర, రాజేష్ సగరతో పాటు సంఘం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు

## నారాయణఖేడ్‌లో ఆదర్శ్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్

బ్యాంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



ఆదర్శ్‌కోపరేటివ్ అర్బన్ బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్‌టౌన్,నవంబరు 10, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణంలో ఆదివారం ఆదర్శ్ కోపరేటీవ్ అర్బన్ బ్యాంక్ శాఖను ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. బ్యాంక్ ప్రారంభోత్సవానికి చేరుకున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డిని బ్యాంక్ సీఈఓ వెంకట రమణ శాలువాతో సత్కరించారు. బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి, మండల పార్టీ తాహెర్, నాయకులు, కౌన్సిలర్లు, ఎన్ఎస్‌యుఐ నాయకులు రమేష్ చౌహాన్, సద్దాం, శంకర్ ముదిరాజ్, ముంతాజ్ సేట్, జైపాల్‌రెడ్డి, గౌస్ చిస్తి, కొంగరి దిలీప్‌రెడ్డి, రాజు, మోహన్ నాయక్ ఉన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేసిన ఎమ్మెల్యే

**సిర్గాపూర్, నవంబరు 10, ప్రభాతవార్త:** అనారోగ్యంతో అవస్థలు పడుతున్న వై కుమర్, టిచంద్రకలు కార్పోరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన చికిత్స అందుకునేందుకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదివారం సిఎంఆ ఎఫ్‌చెక్కులను బాధితులకు అందచేశారు. వై కుమార్‌కు 50వేలు, టి చంద్రకళకు 14వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులనుఎమ్మెల్యే అందించారు. డి.కిషోర్ పాటిల్, సంతోష్ పాటిల్, జమీల్ సేట్, కుమార్ యాదవ్, తుపాకుల ప్రశాంత్, గొల్ల సాయన్న ఉన్నారు.

## నేషనల్ స్థాయి ఖోఖో పోటీలకు ప్రవీణ్‌కుమార్

**పుల్‌కల్,నవంబరు 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గురుకుల పాఠశాలలో విద్యను అర్జిస్తున్న ప్రవీణ్‌కుమార్ అండర్ 19 కోకో విభాగంలో నేషనల్ స్థాయిపోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ తెలిపారు. గతంలో పాఠశాలలో విద్యను అందుకున్న విద్యార్థులు కబడ్డీ, కోకో, వాలీబాల్ ఆటల్లో నేషనల్ స్థాయిలో పోటీ పడి మొదటి స్థానంలో నిలిచి అవార్డులు అందుకున్నట్లు కృష్ణ గుర్తు చేశారు. పాఠశాల విద్యార్థులు నేషనల్ స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

## సైబర్ నేరగాళ్లతో జర జాగ్రత్త

-మండల ప్రజలకు ఎస్ఐ వెంకట్‌రెడ్డి సూచన

**సర్గాపూర్, నవంబరు 10, ప్రభాతవార్త:** గ్రామాల్లో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే పేరుతో సైబర్ నేరగాళ్లు కాసుకుని ఉంటారని, ప్రజల జర జాగ్రత్తగా వ్యవహరించాలని ఎస్ఐ వెంకట్‌రెడ్డి మండల ప్రజలకు సూచించారు. సర్వే చేసుకుని ఎన్యూమరేటర్లు వెళ్లిపోయాగా సర్వేలో మీ వివరాలు సంపూర్ణంగా లేవని, మీ బ్యాంక్ ఖాతా నంబరు, ఆధార్‌నంబరు, ఓటిపి చెప్పాలని సజ్జనులుగా నచ్చచెబుతారని, లేదా ఎపికె ఫైల్ పంపుతాం దానిని ఓపెన్ చేసి వివరాలు పూరించి పంపండని చెబుతారని గుర్తు చేశారు. కుటుంబ సర్వే ఇండ్లకు వచ్చి చేస్తారని, ఫోన్‌లో గుర్తు తెలియని వారికి వివరాలు చెప్పవద్దని సూచించారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేత

**మనూర్, నవంబరు 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మైకోడ్ గ్రామానికి చెందిన లబ్దిదారులకు ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి, నాయకులు మున్నూర్ కిషన్, శివాజీ పాటిల్, సుభాష్ పాటిల్ పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన నగేష్ శెట్కార్

**మనూర్, నవంబరు 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోరంచ గ్రామానికి చెందిన గుడిమే మల్గొండ కుమారుడి వివాహ వేడుకలకు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ శెట్కార్ హాజరై నూతనవధువరులను ఆశీర్వదించి మల్గొండ కుటుంబ సభ్యులకు శుభా కాంక్షలు తెలిపారు. సొసైటీ డైరెక్టర్, నాయకులు దత్తురెడ్డి, బస్వరాజ్, మూడ శ్రీను, చందుపాటల్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## వీరశైవులుగా నమోదు చేసుకోండి

**మనూర్, నవంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేలో వీరశైవులు వీరశైవులుగా లేదా లింగ బలిజగా నమోదుచేసుకోవాలని, కోడ్ 115గా పేర్కొనాలని మండల వీరశైవ లింగా యత్ కమిటి బాధ్యులు పేర్కొన్నారు.

## 4 వేల ఎకరాలకు సాగు నీరు



సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

-ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ సంజీవరెడ్డి

**సిర్గాపూర్, నవంబరు 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నల్లవాగు మధ్య తరహా ప్రాజెక్టుకింద రబీ పంటల సాగుకు మరో వారం రోజుల్లో సమావేశం నిర్వహించి తైబందీ చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. నల్లవాగుఅతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే సంజీరెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టు ఆయకట్టు కింద 3 నుంచి 4వేల ఎకరాల ఆరుతడి రబీ పంటలకు సాగు నీరు ఇవ్వాలని జిల్లా ఉన్నతాధికారులకు సూచించినట్లు ఎమ్మెల్యే వివరించారు.

## మండలంలో సర్వేను పరిశీలించిన అధికారులు

**న్యాల్‌కల్, నవంబరు 10, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను ఆదివారం డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, మండల ప్రణాళిక అధికారి శ్రీనివాస్‌రెడ్డిలు పరిశీలించారు. మండల పరిధిలోని రత్నాపూర్, మల్గి,మరియంపూర్ గ్రామాల్లో ఎన్యూ మరే టర్లు నిర్వహిస్తున్న సర్వేను అదికారులు పరిశీలించారు. ప్రతి కుటుంబ సభ్యులు సర్వేకువచ్చే ఎన్యూమరేటర్లకు తమ వంతు సహ కరించాలని మండల ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు అంజన, హనీఫా బేగం, రాజేశ్వరి, గయా బాయి, పంచాయితీ కార్యదర్శులు మల్లేశం పాల్గొన్నారు.

## కుల గణన సర్వేను పక్కాగా నిర్వహించాలి

**కొండపాక,నవంబర్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల గణన కార్య క్రమా న్ని సమర్థ వంతంగా నిర్వహించాలని కుకు నూరుపల్లి తహసీల్దార్ మల్లి కార్జున్‌రెడ్డి, ఎంఈఓ బి.సత్తయ్య ఎన్యూ మరేటర్లకు సూచించారు. ఆదివారం మండల పరిధిలోని లకు దారం, మెదినిపూర్ గ్రామాల్లో జరుగుతున్న కులగణన సర్వే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. వివరాలు నమోదు చేయడంలో సందేహాలుంటే పై అధికారులకు తెలి పాలన్నారు. ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లకు వివరాలు అందించాలన్నారు. ప్రజలు వివరాలు అందించడానికి ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ రవి, ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కొండపాక మండల పరిధిలోని అరేపల్లిలో నిర్వహిస్తున్న సర్వేను తహసీల్దార్ దిలిప్ నాయక్ పరిశీలించారు.

## జాతీయ క్రీడల్లో రెండు పతకాలు సాధించిన అశ్వథామ



**దూల్మిట్ట,నవంబర్ 10,ప్రభాతవార్త** దూల్మిట్ట మండల కేంద్రానికి చెందిన మాజీ జడ్పీటీసి నాచగోని పద్మ వెంకట్‌గౌడ్‌ల కుమారుడు నాచగోని అశ్వథామ తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ హాకింపేటలో పదవ తరగతి చదువుతూ జాతీయ స్థాయిలో జరిగిన రోయింగ్ క్రీడల్లో పాల్గొని కౌస్యం, రజత పతకం వరుసగా రెండు సాధించాడు. దీంతో తల్లిదండ్రులతో పాటు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బాల్య మిత్రుల ఔదార్యం



నూతన వధూవరులతో బాల్య మిత్రుల బృందం

**ఆమనగల్లు, నవంబర్ 10, ప్రభాతవార్త:** 40 ఏళ్ల నాటి బాల్య మిత్రులు ఆదివారం ఒకే వేదికపై కలుసుకుని సందడి చేశారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడిపోయిన 30 మంది బాల్య మిత్రులు నాటి బాల్యమిత్రుడు కసిరెడ్డి నరసింహారెడ్డి కుమారుని వివాహంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు ఆప్యాయంగా, ప్రేమతో పలకరించుకొని సంబరపడిపోయారు. గత స్మృతు లు, జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. అనంతరం బాల్యమిత్రుని కుమారుని వివాహానికి రూ. 25 వేలు అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. నాలుగు దశాబ్దాల తర్వాత కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారంతా ఆనందం వ్యక్తం చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాలి

**పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి**

**కోట్‌పల్లి ,నవంబరు 10 ప్రభాతవార్త;** 18, సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటరు నమోదు చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో ఓటరు లీస్టులో మార్పులు చేర్పులు తదితర అంశాలపై పంచాయతీ కార్యాలయంలో ముందు ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. 18,సంవత్సరాలు నిండిన వారందరూ జనవరి 01,2025, నాటికి 18,సంవత్సరాలు నిండబోయే వారు ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అర్హులన్నారు. 18, సంవత్సరాలు నిండిన వారు వారు ఓటరుగా నమోదు చేసుకోవడానికి మరో అవకాశం అని ఓటరు జాబితాలో మరో తమ పేరు ఉందో ఓటరు చెక్ చేసుకోని ఓటరుగా పేరు లేకుంటే ఫారం 6, ద్వారా పోలింగ్ బూత్‌లో వద్ద నమోదు చేసుకోవాలన్నారు.18,సంవత్సరాలు నిండిన వారు రెండు కలర్‌పాసు పోటోసైజ్‌లు నివాస వయస్సు,ధృవీకరణ పత్రం తీసుకరావలన్నారు. ఆన్‌లైన్ ద్వారా కుడా దరఖాస్తు చేసుకోవచ్చని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో కారోబార్ అశోక్, అంగాన్‌వాడీ కార్యకర్త అనిత, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పాలన గాడి తప్పుతుంది

**-ప్రజల సమస్యలనఉ గాలికి వదిలిన నాయకులు**

**-చేవెళ్ల మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నత్తి క్రిష్ణారెడ్డి**

**చేవెళ్ళ, నవంబర్ 10, ప్రభాతవార్త** తెలంగాణలో పాలన గాడి తప్పిందని, ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన నాయకులు పట్టించుకోవడంలేదని చేవెళ్ల మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నత్తి క్రిష్ణారెడ్డి విమర్శించారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చేవెళ్ల మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నత్తి క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఆరుగ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అధికాంరలోకి వచ్చిన వేంటనే రుణమాఫీ చేస్తామని చేప్పిన నేతలు అధికారంలోకి 11 నెలలు గడుస్తున్న రుణ మాఫీ చేయలేదన్నారు. రుణమాఫీ చేస్తామని ఊకదుంపుడు హామిలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వంకు గుణపాఠం తప్పదన్నారు. రైతుబంధు లేదని, వరికి బోనస్ ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చేప్పి ఇప్పటి వరకు ఎన్ని ఉద్యోగాలు కల్పించారో చేప్పాలన్నారు.విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించలేని చేత ప్రభుత్వంను నిలదీయాలన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వంపై ప్రజలు తిరుగబడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## జోగు పృథ్వీరాజ్ కు సన్మానం



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త :** మంచాల మండలం బండలమూర్ గ్రామానికి చెందిన జోగు పృథ్వీరాజ్ ఇటీవల విడుదలైన ప్రభుత్వ ఉద్యోగ ఫలితాల్లో నాలుగు ఉద్యోగాలకు అర్హత సాధించారు. ఆదివారం బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నౌసు యాదగిరితో పాటు గ్రామస్తులు పృధ్వీరాజ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నౌసు యాదగిరి మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన జోగు పృథ్వీరాజ్ పేద కుటుంబంలో జన్మించి తల్లిదండ్రులని కోల్పోయిన కూడా నిరుత్సాహపడకుండా కష్టపడి చిన్న తనం నుండి ఎన్నో కష్టాలను చూసి ఈమధ్య విడుదలైన వివిధ ఉద్యోగాలకు అర్హత సాధించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కొంకాని విజయ్ కుమార్, రామలింగం, గణేష్, చిరంజీవి, ప్రభాకర్, లింగస్వామి, అరుణ్, శేఖర్ తదితరులున్నారు.

## కొనసాగుతున్న కుటుంబ సర్వే పలు సూచనలు చేసిన ఎంపీడీవో శ్రీకాంత్

**తలకొండపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం నాడు కుటుంబ సర్వే ప్రారంభించారు. మండలంలోని ఆయా గ్రామాల ఎనిమినేటర్లు స్టిక్కర్ వేసిన ఇండ్ల వద్దకు వెళ్లి ఇంటి యజమానులు వారి కుటుంబ సభ్యులతో పూర్తిస్థాయి సమాచారం సేకరించి ప్రభుత్వం అంది అందజేసిన పత్రాలలో నింపి వేస్తున్నారు. మండలంలోని మెదక్ పల్లి, జంగారెడ్డి పల్లి, రాంపూర్ , నిర్వహిస్తున్న ఎనిమినేటర్ సర్వేలో తాసిల్దార్ నాగార్జున, మండల ఎంపీడీవో రఘు మండలం పంచాయతీ అధికారి రఘు లు పాల్గొని ఎనిమరేటర్లకు పలు సూచనలు కోడ్ నెంబర్లు తెలియజేశారు. మెదక్ పల్లి గ్రామంలో కుటుంబ సర్వే నిర్వహిస్తున్న గ్రామ కార్యదర్శి రమేష్ కు సూచనలు చేశారు. మండలంలోని గ్రామాల్లో ఎంపీడీవో శ్రీకాంత్లు సందర్శించారు. .ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్వేను పూర్తిస్థాయిలో సమాచారం సేకరించి సర్వే పత్రాలను పూర్తి చేయాలని ఇలాంటి తప్పులు దొరకకుండా పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని ఈ సందర్భంగా వారు పలు సూచనలు .,సలహాలు చేశారు కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో ఎనిమిటేటర్లు గ్రామ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.



# ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**సత్వర న్యాయం, సమన్యాయం అందించేలా కృషిచేయాలి**

**రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి నగేష్ భీమపాక**



**తాండూరు టౌన్, పెద్దేముల్, నవంబరు 10, ప్రభాతవార్త:** ప్రజల నుంచి వచ్చె కేసులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి గౌరవ నగేష్ భీమపాక అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో అడిషనల్ కోర్టు భవనము, బార్ అసోసియేషన్ రూమ్‌ను ప్రారంభించారు. బార్ అసోసియేషన్ అధ్వర్యంలో వినాయక కన్వెన్షన్ పంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశానికి హజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. క్రిష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులచే స్వాగత నృత్యప్రదర్శన గావించారు. ఈ సంద ర్భంగా న్యాయమూర్తి నగేష్ భీమపాక మాట్లాడుతూ ప్రజలకు సత్వర న్యాయం, సమన్యాయం అందించాలని, న్యాయవాదులు ఓపిక, సహనంతో ఉండి వృత్తికి గౌరవం తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ కమిటి సభ్యులు జడ్జిని అపాయింట్‌మెంట్ చేయాలని, భావి తరాలకు విశాలంగా ఉండెందుకు మరికొంత భూమి ఇప్పించవలసిందిగా కోరగా, ప్రయత్నం చేస్తానని అన్నారు. తన అనుభవంలో జరిగిన ఒక సంఘ టనను గుర్తు చేస్తు ఒక కేసు పరిష్కార విషయంలో చాల సార్లు వాయిదాలు వేయడం వల్ల వారు వృద్యాప్యంలోకి వచ్చారని, అలా కాకుండా వచ్చి నటువంటి కేసులను వాయిదాలు వేయకుండ సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నృత్యప్రదర్శన చేసిన విద్యార్థులను అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా జడ్జి సున్నం శ్రీనివాస్‌రెడ్డి, అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి చంద్రకిషోర్, సెక్రటరి లీగల్ సర్విస్ అథారిటి సీతల్, తాండూరు జూనియర్ సివిల్ జడ్జ్ శివలీల, తెలంగాణ బార్ అసొసియేషన్ వైస్ చైర్మెన్ సునిల్‌గౌడ్, సభ్యులు అనంత్‌సెన్‌రెడ్డి, తాండూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.శ్రీనివాస్, ఉపాద్యాక్షులు గుండప్ప, ప్రధానకార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి, ట్రెసరర్ రవికుమార్, సంయుక్త కార్యదర్శి యండి ఫరిద్, సోఫియా, సభ్యులు కమలాకర్, కలామ్, యంఎ జిలాని, ఆంజనేయులు, సీనియర్ న్యాయవాదులు శ్రీనివాస్‌రెడ్డి, విజయ కుమార్, బస్వరాజ్, చంద్రశేఖర్, మహేందర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి

**-అమీన్‌పూర్ తహశీల్దార్ రాధా**

**అమీన్‌పూర్, నవంబర్ 10 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు దోహదపడుతుందని అమీన్‌పూర్ తాహశీల్దార్ రాధా తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వేలో అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం జానకంపేటలో నిర్వహించిన ఇంటింటి సర్వేను తహశీల్దార్ రాధా పరిశీలించారు. అనంతరం ఇంటింటికీ సమగ్ర సర్వే స్టిక్కర్‌లను అంటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సమగ్ర ఇంటింటి సర్వేకు మున్సిపల్ ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. ఇంటింటి సర్వేలో అన్ని కుటుంబాలకు సంబంధించిన అన్ని వివరాలు సేకరించి తప్పులు లేకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రఘునాథ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



సమగ్ర ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న తహశీల్దార్ రాధా

## అనుమాస్పద స్థితిలో రైతు మృతి

**నవాబుపేట నవంబర్ 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎల్లకొండ గ్రాయమానికి చెందిన చిన్నమలుపు అమరేందర్ (35) రైతు అనుమాన స్పదస్థితిలో బావిలో పడి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. మృతుని భార్య, ఎస్ఐ అరున్‌కుమార్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. అమరేందర్ ఆయన భార్య అనిత ఉదయం పొలం పనులకు ఒకరి అనంతరం ఒకరు వేరు వేరుగా పోలానికి వెళ్ళారు. అమరేందర్ గ్రామానికి చెందిన కొత్లపూరం మహేందర్‌తో ఎద్దులను తోలుకుని పొలానికి చేరుకున్నాడు. కొద్ది సమయం అనంతరం పత్తి సంచి తీసుకుని, భార్యను కూడా బైక్‌పై ఎక్కించుకుని మహేందర్ ఇంటి వద్ద దింపేసి ఆయన తిరిగి వెళ్ళాడు. కొద్ది సమయాకీ భార్య అనిత భర్తకు ఫోన్ చేయడంతో ఏలాంటి స్పందన రాకపోవడంతో ఆచూకి కోసం ఆమె పొలం వద్దకు బయలు దేరుతున్న సమయంలో ఆమె బావ రాజేందర్ ఎదురై బావి వద్ద చెప్పులు, సెల్‌పోన్ ఉన్నాయని తెలుపడంతో అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అంధించడంతో ఎస్ఐ అరున్‌కుమార్ సిబ్బందితో ఘటన స్థలానికీ చేరుకుని పరిసరాలను పరిశీలించి అనుమానంతో బావిలో నుండి నీటిని ఇంజన్ ద్వార తీయించడంతో అమరేందర్ మృతదేహం లభించింది. ఈ మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దార్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చరణ్ కుటుంబాన్ని ఆదుకోవాలి

**యాచారం నవంబర్10, ప్రభాతవార్త....** సాగర్ రోడ్ తుమ్మలోనిగూడ గేటు వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చరణ్ కుటుంబానికి న్యాయం చేయాలంటే యాచారం మండల పరిధిలోని తక్కలపల్లి గేటు వద్ద గ్రామస్తులు బంధువులు ఆదివారం ధర్నా నిర్వహించారు. ప్రమాదం జరిగి 24 గంటలు గడుస్తున్న కారు డ్రైవర్ ఇప్పటికి స్పందించకపోవడం పై గ్రామస్తులు బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలని లేదంటే ఆందోళన తప్పదని హెచ్చరించారు. పోలీసుల నిర్లక్ష్యం వలననే నిందితుడు స్పందించడంలేదని యాచారం మండలం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష ఆవేదన వ్యక్తం చేశారు. యాచారం సీఐ నరసింహారావు సంఘటన స్థలానికి చేరుకొని చర్యలు తీసుకుంటామని బాధిత కుటుంబానికి న్యాయం చేసేందుకు కృషి చేస్తామని చెప్పడంతో ధర్నా విరమించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కేశంపేట నవంబర్ 10 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన నాగిళ్ల మైసమ్మ అనారోగ్యంతో మరణిం చారు. గ్రామానికి చిత్రం బి ఆర్ ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్గాల లక్ష్మీనారాయణ గౌడ్ మానవత్వంతో స్పందించి, మైసమ్మ కుటుం బానికి ఆదివారం రూ. 5000 వేల రూపాయలను గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు వారి కుటుంబానికి రూ. 5000 ఆర్థిక సాయం అందజేశారుఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సావిత్రి బాలరాజ్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రామ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి యాదయ్య, నాగిళ్ల బాలయ్య, కందిన లక్ష్మయ్య, వార్డు సభ్యులు అంతారం నరసింహ పాల్గొని మైసమ్మ కుటుంబానికి మద్దతు తెలిపారు.

## ప్రజలు కుల గణన సర్వేకి సహకరించాలి

దుద్యాల్,నవంబర్ 10, ప్రభాతవార్త: మండల కేంద్రంలో రెండవ రోజు కులగణన సర్వే కొనసాగుతుంది. సర్వే సరళిని దుద్యాల మండల ఎంఈఓ కులగణన సర్వే సూపర్ వైజర్ విజయరామారావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్యూమరేటర్ సంపత్ పాల్గొన్నారు.

## నేడు కరెంటు సరఫరాకు అంతరాయం

**శంషాబాద్. నవంబర్ 10. ప్రభాతవార్త.** సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3.గంటల వరకు మల్కారం విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో కొత్త లైన్ ఏ.బి స్విచ్ నిర్మాణం కోసం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఎడిఈ శ్రీనివాసులు తెలిపారు. మల్కారం విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని మల్కారం ,నానాజీపూర్ ,రాయన్నగూడ ,కవెలిగూడ ,రామాంజపురం. బోటిగూడ గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని సూచించారు.

## ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వాలు పునస్సమీక్షించుకోవాలి

**జై భీం యూత్ అధ్యక్షులు మరాటి వివేక్**

**యాచారం, నవంబర్ 10, ప్రభాతవార్త** సుప్రీమ్ కోర్ట్ ఎస్సి వర్గీకరణ పై ప్రకటన చేసిన వ్యతిరేకిస్తూ ఇబ్రహీంపట్నం శాస్త్ర గార్డెన్ లో ఏర్పాటు చేసిన మాల, మాల ఉద్యోగస్తుల సమ్మేళనానికి నందివనపర్తి భీం ఎడ్యుకేటెడ్ యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పురస్కరించుకొని అధ్యక్షులు మరాటి వివేక్ మాట్లాడుతూ... వర్గీకరణ అమలు జరిపితే కొన్ని దళిత జాతులు సమూలంగా అంతరించే ప్రమాదముందని, కొన్ని వర్గాలకు తీరని నష్టం కలగడమే కాకుండా క్రిమి లేయర్ వలన విద్య, ఉపాధి, ఆర్థిక రంగాలలో భవిష్యత్తు తరాల ఉనికి ప్రశ్నార్థకంగా మారబోతుందని అభిప్రాయపడ్డారు. సుప్రీమ్ కోర్ట్ యొక్క పూర్తి తుది తీర్పు సారాంశాన్ని అనుసరించి ముందుగా దళిత బహుజనుల జనాభా నిర్ధారించకుండా కొన్ని రాజకీయ పార్టీలు వారి వోట్ బ్యాంకు రాజకీయాన్ని అవసరానికి అనుగుణంగా మార్చుకుని అంబెడ్కర్ వాదులను దళిత బహుజనులను విడగొట్టే ప్రయత్నాలు మానుకోవాలని అన్నారు .భవిష్యత్తులో మాల ల కార్యాచరణ ఉధృతమవబోతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేట్టిమల్ల శాంతయ్య,భూపతి సువర్ణభుగ్గరములు, ఉపాధ్యాయులు మరాఠి యాదయ్య, భూపతి ఇస్త్రారి,కాలే యాదయ్య, భూపతి రవీందర్, తెలుగు మల్ల రవీందర్, తెలుగమలు నరేందర్, మరాటి నరసింహ, పెరమండ్ల రమేష్, మరాఠీ మహేందర్, భూపతి అనిల్ కుమార్, భూపతి గౌతమ్, భూపతి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల గేటు వద్ద కారు బోల్తా .. ఇద్దరు మృతి

**యాచారం,నవంబర్10, ప్రభాత వార్త..** శ్రీశైలం డ్యాం చూడడానికి వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో కారు బోల్తా పడి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. సిఐ కృష్ణంరాజు తెలిపిన వివరాలు ప్రకారం.. పహాడీషరీఫ్ కి చెందిన ఇంతియాజ్ ఖాన్, (18) నాయబ్, (18) లు స్నేహితులతో కలిసి మెహిందీపట్నం లోని ఒక ట్రావెల్స్ లో కారును అద్దెకు తీసుకొని శ్రీశైలం, డ్యాం చూడడానికి వెళుతుండగా మార్గమధ్యంలో శ్రీశైలం హైవే ముచ్చర్ల గేటు వద్దకు చేరుకోగానే కారు అదుపుతప్పి బోల్తా పడడంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. కారు నడుపుతున్న అబ్దుల్ సమీర్, మరో ఐదు మందికి స్వల్పంగా గాయపడ్డారు. మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## దాడికి పాల్పడ్డ నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

**కేశంపేట, నవంబర్ 10 ప్రభాతవార్త** శంషాబాద్ మండలంలోని జుక్కల్ గ్రామంలో గ్రామ దేవతల గుడిపై జరిగిన దాడిని నిరసిస్తూ, దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ అయ్యప్ప స్వాములు కేశంపేటలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు తిరుమలయ్య గౌడ్, అమరేష్ యాదవ్, పాండు గౌడ్, పవన్ కుమార్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, గ్రామస్థులు రమణ గౌడ్, బైకని శేఖర్, పోలేమోని సతీష్, జాలపల్లి అనసూయ, మంగలి శంకర్, మంచే యాదయ్య, పాండు, బోగ దశరథ్ యాదవ్, బ్రహ్మాచారి, టి.పాండు గౌడ్, శివ గౌడ్, రామాంజనేయులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజే కేశంపేట నవంబర్ 10 ప్రభాతవార్త: కేశంపేట మండల పరిధిలోని సంఘం గ్రామానికి చెందిన చాకలి జంగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తాజా మాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి మృతుని కుటుంబానికి 5000 రూపాయలను ఆర్థిక సాయం గా గ్రామా కాంగ్రెస్ నాయకుల ద్వారా ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇబ్రహీం కుమ్మరి నవీన్ కుమార్, చాకలి రమేష్, సద్దాం, సల్మాన్, నరసింహ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

**తలకొండపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలంలోని చంద్ర ధన గ్రామములో ఏర్పాటుచేసినపేపర్ ప్లేటు పరిశ్రమను కాంగ్రెస్ నాయకులు. మాజీ ఎంపీటీసీ. రాములు,చ.రాజేందర్ రెడ్డి.భకీ రఘు. బండల రవీందర్ రెడ్డి. చాకలి అంజయ్య. సందర్శించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఏర్పాటు చేసిన కుటీర సంతోష యాదగిరి మాట్లాడుతూ. తక్కువ ధరకే పేపర్ ప్లేట్స్ హోమ్ డెలివర్ చేస్తామని వారు తెలిపారు కావలసినవారు నా ఫోన్ నెంబర్. 9912178160.ద్వారా సంప్రదించాలనివారు తెలిపారు.

# రోడ్డుపక్కనే చెత్త..ఇట్లాయితే ఎట్లా...

**పొగ,దుర్వాసనతో వాహనాదారులకు ఇబ్బందులు**

**అధికారులు పట్టించుకోవాలి వాహనాదారులు**

**దూల్మిట్ట,నవంబర్ 10,ప్రభాతవార్త** అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శనిఉన్నట్లు (సామెత) తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామంలో చెత్తా డంపింగ్ యార్డు ఏర్పాటు చేసింది.ఎక్కడ పడితే అక్కడ చెత్తవేసి కాలష్యం చేసి పర్యావరణానికి నష్టం వాటిళ్ళకుండా చూడాలని అధికారులు తెలుపుతున్నా కొంత మంది కిందిస్థాయి అధికారులు,సిబ్బంది ఆచరణలోకి తేవడం లేదు.ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీల్లో ట్రాక్టర్లతో పాటు తగినంత సిబ్బంది ఉండేలా చర్యలు చేపట్టింది. కానిదూల్మిట్ట మండలం జాలపల్లి గ్రామపంచాతి అధికా రుల నిర్లక్ష్యం కారణంగా సిబ్బంది ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చలేకపోతున్నా రు. ప్రతి రోజు ఉదయాన్నె ఇంటింటా చెత్తను సేకరించి తడి,పొడి చెత్తను వేరి చేసి గ్రామ శివార్లో నిర్మించిన డంపింగ్ యార్డుల్లో వేసి వ్యర్థాలను ఎరువులుగా తయారు చేసేలా ప్రభుత్వం అధికారులకు తెలుపుతున్నా అందుకు కింది స్థాయి అధికారులు,సిబ్బంది తప్పుదోవపట్టిస్తున్నారు. జాలపల్లి గ్రామం మీదుగా నంగునూరు,హుస్నాబాద్, సిద్దిపేటకు వెళ్తుంటారు.అయితే రోడ్డు పక్కనే చెత్తను డంపు చేసి కాల్చివేయడంతో



రోడ్డు పక్కనే చెత్తకు నిప్పు అంటించడంతో పొగ వస్తున్న దృశ్యం

నిత్యం ఈ దారివెంబడి వెళ్ళె వాహనాదారులు ఇబ్బందులకు గురవ్వడమే కాక రోగాల పాలయ్యో పరిస్థితి ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.జిల్లా అధికారులు ప్రజల ఆరోగ్యా న్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టి,రోడ్డు పక్క న చెత్తను డంపుచేయకుండా చూడాలని ప్రజలు,వాహనాదారులు కోరుతు న్నారు.

## భారత దేశం అన్ని రంగాల్లో అభివృ చేందుతుంది

**ఆర్ఎస్ఎస్ బెంగాల్ కన్వీనర్ ఈశ్వర్ వెల్లడి**

**చేవెళ్ళ, నవంబర్ 10, ప్రభాతవార్త** భాతర దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు దుసుకు వెళ్తుందని ఆర్ఎస్ఎస్ బెంగాల్ కన్వీనర్ ఈశ్వర్ వెల్లడించారు.దత్తాపంచ్‌జీ జయంతి సందర్భంగా ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని వివేకానంద కళాశాలలో అయన చిత్రపటానికి పూలమాలలు వెసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ బెంగాల్ కన్వీనర్ ఈశ్వర్ మాట్లాడుతూ భారత దేశం 500 ఎళ్ల క్రితం స్వయం సమృద్ధి దేశంగా ఉండేదని, కాలక్రమంగా దేశం ఇతర దేశాలపై అదారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, స్వదేశి ఉత్పత్తులు తయారీ రంగం రోజు రోజుకు పేరుగుతుందన్నారు. ప్రస్తుతం కరోనా వ్యాక్సిన్ తయారీ నుండి ఇతర దేశాలకు యుద్ధ పరికరాలను స్వయంగా తయారు చేసి అమ్మోస్థిదికి ఎదిగిందన్నారు. దేశం అన్ని రంగాల్లో ముందుకు దుసుకువెల్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు స్వయం సమృద్ధిని సాధించి దేశ ఆర్థిక అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలన్నారు. పాలమూరు,రంగారెడ్డి జిల్లాల ఇన్‌చార్జి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ అదారిత గ్రామాలు ఎక్కడ ఉన్న వ్యవసాయ ఉత్పత్తులను పెంచి వాటి ద్వారా బై ప్రాడక్ట్స్‌ను తయారు చేసి ఆర్థికంగా గ్రామాల అభివృద్ధి జరిగినప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి చేందుతుందన్నారు. వ్యాపార రంగాల్లో యువకులు ముందుకు రావాలన్నారు.

## మున్సిపల్ అభివృద్ధికి దాతలు సహకారం అందించాలి: చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 10, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ అభివృద్ధికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం హర్షణీయమని చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ సూర్యనగర్ కాలనీలో దాదాపు ఒక లక్షా రూపాయలతో నిర్మించిన భూగర్భడ్రైనేజీని ఆదివారం చైర్మన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దాతల సహాయంతో దాదాపు 50 మీటర్ల వరకు భూగర్భడ్రైనేజీని నిర్మించినట్లు తెలిపారు. మున్సిపల్ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకారం అందించి తోటివారికి సహకారం అందించాలని అన్నారు. అనంతరం కాలనీవాసులకు జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాతలు నర్సింహులు, ఆనంద్ రెడ్డి, సాయి, శ్రీనివాస రావు, యాదగిరి, షకీల్, రుక్మారెడ్డిలను చైర్మన్ శాలువ కప్పి సత్కరించారు. కాలనీవాసులు జయలక్ష్మి, రూప తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణన హర్షణీయం

**-చేవెళ్ల మండల కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షురాలు గోనే సరితాప్రతాప్‌రెడ్డి**

**చేవెళ్ళ, నవంబర్ 10, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణన కార్యక్రమం హర్షణీయమని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేపట్టి బిసిలకు న్యాయం చేడడమే ప్రభుత్వ లక్షమని చేవెళ్ల మండల కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షురాలు గోనే సరితాప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చేవెళ్ల మండల కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షురాలు గోనే సరితాప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ బిసిలలో 100కు పైగా సబ్ కులాలు ఉన్నాయని, బిసిలకు ఓబిసిలు,ఎస్సీలు, ఎస్టీలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన కుల గణనను పకడ్బందీగా చేపట్టాలన్నారు. బీసీలకు చట్టసభల్లో స్థానం కల్పించేందుకు ప్రణాళికలు చేస్తుందన్నారు. బిసిలకు తగిన న్యాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడిందన్నారు. కుల గణనపై అపోహలను విడి ప్రభుత్వం చేపడుతున్న కులగణనకు సహకరించాలన్నారు.

## అయ్యప్ప మహా పడిపూజలో వైస్ చైర్మన్ నరసింహ గౌడ్



అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొన్న వైస్ చైర్మన్ నరసింహ గౌడ్

**అమీన్‌పూర్, నవంబర్ 10 ప్రభాతవార్త:** అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామి కృప, దీవెనలు తప్పక ఉంటాయని తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం శెట్టి బలిజ గౌడ్ సంఘం మన భోజనం మహోత్సవానికి మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉపేందర్ రెడ్డి, బాసెట్టి కృష్ణ, కొల్లూరి మల్లేష్, నందారం రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలు ప్రశాంతతకు నిలయాలు

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**కేశంపేట నవంబర్ 10 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలో లేమామిడి గ్రామంలో నిర్వహించిన శ్రీ కార్యసిద్ధి రామాంజనేయ స్వామి ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని గ్రామాలలో వెలసిన ఆలయాలు ప్రశాంతతకు నిలయాలని ప్రతి ఒక్కరు దైవాంఛతనం కలిగి ఉండాలని ఆయన అన్నారు. వచ్చిన భక్తులకు అన్న విస్తరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన సీనియర్ నాయకు ఎలాగమోని యాదయ్య, కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షులు గూడ వీరేశం,జగదీశ్వర్,యువజన కాంగ్రెస్ నాయ కులు భాస్కర్ ,సురేష్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,గిరి యాదవ్, రమేష్, రంరెడ్డి,పెంటయ్య,రూప్ల నాయక్, రాజేష్,మహిళా నాయకురాలు అనసూయ అఖిల్,రాజేందర్,రాములు,ప్రకాశ్ గౌడ్,యధగిరి, శ్రీనాథ, వెంకటేష్, గోపాల్ ,పర్వతాలు,భాస్కర్ రెడ్డి,శేసి వర్ధన్ అంజేయులు, రఘుపతి, సుందరయ్య,అమీర్,పండు,నర్సింహ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**

**కేశంపెట నవంబర్ 10 ప్రభాతవార్త** మత్స్యకారులు ఆర్థికంగా అన్ని విధాల అభివృద్ధి చెందాలని రాష్ట్ర ప్రభుత్వం 100 సబ్సిడీతో ఆదివారం మండల పరిధిలోని పలు గ్రామాలకు నాలుగు లక్షల చేప పిల్లలను మత్స్యకార సొసైటీలకు చేప పిల్లలను పంపిణీ చేసే కార్యక్రమానికి షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ హాజరై చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు చేప పిల్లలను 100 సబ్సిడీతో ఉచితంగా అందిస్తుందని వీటిని చెరువులలో కుంటలలో వదులుకొని మంచి దిగుబడిని సాధించి ఆర్థికంగా నిలదుకుకోవాలని ఆయన మత్స్యకారులకు సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, మండల అధ్యక్షుడు వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప, నేతలు శశివర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గిరి యాదవ్, రావుల పెంటయ్య ముదిరాజ్, వింజమూరు వెంకటయ్య ముదిరాజ్, శ్రీశైలం ముదిరాజ్, అందే మోహన్, సీతారాములు పాల్గొన్నారు.

